


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

## తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :117 | మంగళవారం ఆగస్ట్ 18, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5

### ఆ ఉగ్ర నెట్‌వర్క్‌ను భూస్థాపితం చేశాం: అమిత్ షా



2లో

### బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం అడ్డుకోగలదా ? - సుప్రీంకోర్టు

అణు విద్యుత్ కేంద్రంలో ప్రమాదం జరిగి ప్రజలకు నష్టం జరిగితే.. పరిహారం ఇప్పించే అధికారం కోర్టులకు ఉంటుందా? లేదా కొత్త అణు చట్టంలోని పరిమితులే వర్తిస్తాయా? అని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రమాదం జరిగినప్పుడు సంబంధిత సంస్థ చెల్లించాల్సిన పరిహారాన్ని రూ.3,000 కోట్లకు పరిమితం చేయడంపై దాఖలైన పిటిషన్‌ను సోమవారం ధర్మాసనం విచారించింది.



2లో

### ఆదాయానికి మించిన ఆస్తుల కేసు..

#### రాహుల్ గాంధీకి ఊరట

- రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట
- ఈడీ, సీబీఐ నివేదిక సమర్పణకు బ్రేక్



2లో

# ప్రభుత్వ వైద్యులు అదనపు సేవలందిస్తే ప్రోత్సాహకాలు: సీఎం రేవంత్

- అదనపు సేవలందిస్తే ప్రోత్సాహకాలు: సీఎం రేవంత్
- విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం
- ఆరోగ్యశ్రీ కింద రూ.2,700 కోట్లు చెల్లించాం
- పేదలకు ఉచిత వైద్యం, ఆహారం, వసతి
- 2027 డిసెంబర్‌లోపు 4 ఆస్పత్రుల పూర్తి
- ఆరు నెలలకు ఒక ఆస్పత్రి ప్రారంభం
- ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ తరహాలో నిర్వహిస్తాం



హైదరాబాద్: విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యాంశాలుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి (=వఝుత్‌ష్త్ర =వసనఎ) అన్నారు. విద్య, వైద్యంపై చేసే వ్యయాన్ని పెట్టుబడిగా భావిస్తున్నామని చెప్పారు. సనత్‌నగర్‌లో మర్రిచెన్నారెడ్డి టిమ్స్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

“ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. ప్రతి పేదవాడికీ ఉచిత వైద్యం అందిస్తున్నాం. మా పాలనలో ఆరోగ్య శ్రీ కింద రూ.2,700 కోట్లు చెల్లించాం. రోగులతో పాటు ఆస్పత్రికి వచ్చే బంధువులకు ఆహారం, వసతి సౌకర్యం కల్పిస్తున్నాం. పేదలకు విశ్వాసం కలిగిస్తే మన జన్మ సార్థకం అయినట్లే. మన నర్సింగ్ స్టాఫ్‌పై జర్మనీ, జపాన్, దక్షిణకొరియా దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి.

2027 డిసెంబర్ 9లోపు ఉస్మానియా, ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్ ఆస్పత్రులను పూర్తిచేస్తాం. ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభిస్తాం. కార్పొరేట్ ఆస్పత్రుల్లాగే వీటిని నిర్వహిస్తాం. రోగులకు 70 శాతం నర్సింగ్ సిబ్బంది, మిగతా 30 శాతం వైద్యులు సేవలు అందిస్తారు. ఆరోగ్యశ్రీ కింద ప్రైవేట్‌లో ఎక్కువ నిధులు ఇస్తున్నాం. ప్రభుత్వ వైద్యులు ఆస్పత్రుల్లో అదనపు సేవలు అందిస్తే ప్రోత్సాహకాలు ఇస్తాం. కష్టం వస్తేనే సంక్షేమ పథకాలు ఉచితంగా పొందాలని అనుకుంటారు. గౌరవంగా బతకాలి, కష్టపడాలి అని ప్రజలు కోరుకుంటారు. సంక్షేమ పథకాలు తగ్గించాలంటే ప్రజలు స్వతంత్రంగా బతికేలా అవకాశాలు కల్పించాలి” అని రేవంత్ అన్నారు.



### ఆగస్టు 30 నుంచి కారీరిష్టి యాగం, వరుణజపం, పర్జన్యశాంతి హోమం

తిరుమల: రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని శ్రీవారిని ప్రార్థిస్తూ ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు కారీరిష్టి యాగం (వరుణ యాగం), వరుణజపం, పర్జన్యశాంతి (ఇంద్ర యాగం) హోమాలను తితిదే నిర్వహించనుంది. తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 32 మంది వేద, శ్రౌత, స్మార్తపండితులు యాగ కార్యక్రమాల్లో పాల్గొంటారు. సెప్టెంబర్ 3న మహాపూర్ణాహుతి నిర్వహిస్తారు. ధర్మగిరి వేద విజ్ఞన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయాలనే కుట్ర

మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు



2లో

### 22ఏ అప్‌డేట్‌లో పొరపాటు..

#### అధికారుల తరపున సారీ: మంత్రి పొంగులేటి



- ప్రైవేటు ఆస్తులకు ఆటంకం కలిగించాలనే ఉద్దేశం లేదు
- నాలుగు జిల్లాల నుంచి 750 దరఖాస్తులు
- నిషేధిత జాబితా అప్‌డేట్‌లో పొరపాటు
- ప్రైవేట్ ఆస్తులను 22ఏ నుంచి త్వరలో తొలగిస్తాం
- ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ: 18005994788
- భూములు సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందొద్దు

2లో

### డీఎస్సీపై మాట్లాడే అర్హత వైకాపాకు లేదు

#### మంత్రి అచ్చెన్నాయుడు

- నిరుద్యోగులను మోసం చేసింది బొత్స కాదా?
- డీఎస్సీపై 300 కోర్టు కేసులు వేశారు
- ఆధారాలతో సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యువత భవిష్యత్తుతో రాజకీయం చేయొద్దు



2లో

### ఏఈ కుటుంబం ఆత్మహత్యాయత్నం..

#### బాధ్యులపై చర్యలు తీసుకుంటాం: పవన్



- ఘటనపై పవన్ కల్యాణ్ విచారం
- గల్లంతైన వారి కోసం ముమ్మర గాలింపు
- అవసరమైతే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు
- ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశం
- బాధ్యులుగా తేలితే కఠిన చర్యలు
- బాధిత కుటుంబానికి అవసరమైన వైద్య సాయం
- సమస్యలకు పరిష్కారం ఉంటుందని పవన్ సూచన

పిఠాపురం : రాజమహేంద్రవరం సమీపంలో పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ నూకరాజు కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. గల్లంతైన వారిని గుర్తించి, రక్షించేందుకు యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. అవసరమైతే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సేవలను వినియోగించాలని సూచించారు. ఈ ఘటనకు సంబంధించి తూర్పు గోదావరి, కాకినాడ జిల్లాల ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడారు. ఏఈ కుటుంబంతో సహా ఆత్మహత్యాయత్నానికి దారి తీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, ఇందులో ఎవరైనా బాధ్యులుగా తేలితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటన నుంచి బయటపడిన నూకరాజు మనుమడి ఆరోగ్య పరిస్థితి వివరాలను కూడా పవన్ అడిగి తెలుసుకున్నారు.

2లో

### ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- త్వరలో ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు
- ఆటో కార్మిక సంఘాలు విజ్ఞప్తి మేరకు ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటుంది



2లో

### అమరావతి పనులు వేగవంతం

- మంత్రి పొంగూరు నారాయణ
- 97 ప్రాజెక్టుల పనులు ప్రారంభం
- రూ.41,187 కోట్ల రుణం సమీకరణ
- రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు
- 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతులు



2లో

# సంపాదకీయం

## బహుళార్థక రంగస్థల కవిత 'నీలవేణి'



"ఈ పిచ్చి ప్రపంచం లాగే నువ్వు కూడా ఎందుకురా ఈ ప్రేగులెముకల దేహం కోసం మరణిస్తావు?"..."మీరంతా కళ్ళు ఉన్న గుడ్డివాళ్ళు. అందుకే ఇంత హింస, ఇన్ని అత్యాచారాలు జరుగుతున్నా సబ్ ఠీక్ హై అంటున్నారు. మేం చూడగలిగే గుడ్డి వాళ్ళం"..."మేం చేస్తే నేరం. మీరు చేస్తే చట్టబద్ధం, మేం చేస్తే కామం, మీరు చేస్తే శృంగారం"... ఇలాంటివి మరెన్నో తాత్విక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సంఘర్షణలను అత్యంత కళాత్మకంగా, యిప్పటివరకు ఏ తెలుగు నాటకమూ ప్రదర్శించని విధంగా, ఒక మహా అద్భుత ఇంద్రజాల ప్రదర్శన లాగా తన జనపదం నాటక రిపర్టరీ ద్వారా, తాను రచన చేసి, పరికల్పన, దర్శకత్వం చేసి 'నీలవేణి' నాటకాన్ని ఇటీవల రవీంద్ర భారతిలో ప్రదర్శించాడు శ్రీనివాస్ దెంచనాల. ప్రాథమిక ప్లాట్ కోసం గొల్లపూడి మారుతీరావు నాటకం 'కళ్ళు'ను వాడుకున్నాను అని చెప్పాడు.

'నీలవేణి' సాంఘిక, పౌరాణిక, తాత్విక, శాస్త్రీయ, జానపద లక్షణాల సంయోగం. ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసి కొడిగట్టుతున్న నాటకపు దీపాన్ని దేదీప్యమానం చేసింది. మసక చీకటి నేపథ్యంలో నీలిరంగు దీపాల కాంతిలో రంగస్థలం మీద ఆరంభమై ప్రేక్షకుల ఉత్సుకతను తారాస్థాయికి తీసుకుపోయింది. కాంతులు విరజిమ్మే కనకదుర్గ విగ్రహం ముందు కళాకారుల గానం, నృత్యం కనకదుర్గామాతను ఆవాహన చేస్తూ సాగే అభినయం శాస్త్రీయ సంస్కృత నాటకపు 'నాంది' 'ప్రస్తావన'లను తలపింపచేసింది. విగ్రహం నుండి కనక దుర్గ ప్రత్యక్షం అవడం ఒక కన్నుల పండగ. ఆరంభంలోను అంతిమ దృశ్యంలోను నీలవేణి రంగడిని చంపవద్దని వారించినప్పుడు, దేవత మానవులతో కలిసి సంభాషించడం, అదీ సామాజిక న్యాయం కోసం, ఇది తెలుగు నాటకరంగంలో అపూర్వ ఘట్టం.

ఒక వృద్ధ అంధ భిక్షకుడు చీకట్లో నడిచేవారిని జాగ్రత్తగా వెలుగువైపు నడవాలని పదే పదే హెచ్చరిక చేయడాన్ని దర్శ కుడు సంగీతంలోని తీవటఝుఅఅ లాగా వాడుకొని భౌతిక, స్థానిక, తాత్విక స్థాయిని, యూనివర్సల్ స్థాయిని దాటించి ఒక మార్మిక స్థాయికి తీసుకుపోతాడు ప్రేక్షకుడిని. ప్రతీ దృశ్యమూ ఒక కవితా ఖండికను చూసిన అనుభూతిని అందిస్తుంది. ఈ నాటకంలోని మౌలిక అంశం మనసుకూ, శరీరానికీ మధ్య సంఘర్షణే అయినప్పటికీ, దేహం అశాశ్వతతత్వాన్ని వివరించి, మహా ఆశ్చర్యంగా నాయకుడు (ఆలం సందీప్) క్లైమాక్స్‌లో కళ్ళల్లో త్రిశూలాన్ని దించుకున్నాక పారడాక్సికల్‌గా ప్రఖ్యాత గాయకుడు జంగిరెడ్డి గొంతుతో నేపథ్యంలో "నీ రక్త మాంసపు ప్రేగులెముకల దేహమును జూసే ప్రేమిస్తినీ" అని వినడం లోని రసానుభూతిని నాటకాన్ని చూసి మాత్రమే పొందగలం. ప్రేమకీ--కామానికీ, స్వేచ్ఛకూ--కట్టుబాటుతనానికీ, గ్రామానికీ--నగరానికీ, విలువలకూ--కెరీరిజంకూ ఉన్న సంఘర్షణనూ అనివార్య బంధాన్నీ ఏక స్థల కాల సందర్భంలో చూపించడం దర్శకుడి ఊహా నైపుణ్యానికి నిదర్శనం. నాటక కథ సాధారణమైనదే అనిపించినా దర్శకుడి తిరుగుబాటు ధోరణి చాలామందిని రస వ్యాకులతకు గురిచేస్తుంది. ప్రదర్శనశైలిలోని ప్రాచీన సంస్కృత, జానపద, ఆధునిక సంప్రదాయాల మేళవింపు, వస్తువులోని బహుళ వస్తువులు మన తెలుగు నాటకానికి ఒక అసాధారణమైన ఆధునికానంతరతను ఇస్తున్నాయి.

అయిదుగురు అంధ భిక్షకులు హైదరాబాద్ నగర పొలిమేరల్లో శిథిల కనకదుర్గ గుడి పక్కన నివసిస్తూ రకరకాల మోసాలకు గురవుతుంటారు. నాటకంలో మొదటి మలుపు గుడ్డివాళ్ళకు చూపు తెప్పించే డాక్టర్ పక్క ఊరికి రావడం. ఆ గుడ్డివాళ్ళందరూ తమలో యువకుడైన రంగడి మీద పూర్తి విశ్వాసంతో తాము కూడబెట్టుకున్న డబ్బుతో అతనికి శస్త్రచికిత్స చేయిస్తారు. కానీ చూపు వచ్చిన రంగడి మనస్తత్వంలో విపరీతమైన మార్పు వస్తుంది. అది అతన్ని ప్రేమించిన నీలవేణి (మామిడి శ్రీలక్ష్మి)తో సహా అందరినీ దుఃఖాగ్రహానికి గురిచేస్తుంది. చూపు వచ్చిన రంగడు తను జీవించిన పరిసరాలను అసహ్యించుకొని, వాళ్ళను వదిలేసి తన దారి తాను చూసుకొని వెళ్ళిపోయినాక కూడా, నీలవేణితో ఉన్న ప్రేమ, శృంగార సంబంధాలను తెంపుకోలేకపోతాడు. అటు డబ్బు మీది వ్యామోహంతో తనను నమ్ముకున్న గుడ్డివాళ్ళను మోసం చేసి, వాళ్ళచేతనే భిక్షాటన చేయించి, కళ్ళున్న వాళ్ళను గుడ్డివాళ్ళుగా నటింపజేసి వాళ్ళ చేతనే డబ్బు సంపాదించే వ్యాపారం చేసి, రంగడు ఎమ్మెల్యేగా ఎన్నికవుతాడు. ఎంత సంపాదించినా, గొప్ప పదవిని దక్కించుకున్నా, నీలవేణి పట్ల అతనికి ఉన్న కోరిక, ప్రేమ అతన్ని విచక్షణా జ్ఞానం కోల్పోయేట్టు చేసి ఆమెను బలవంతంగా ఎత్తుకెళ్ళి పెళ్ళి చేసుకోవాలనుకుంటాడు. ఆమె చేత నిరాకరింపబడతాడు. అతని మీద నమ్మకం పోయిందని, అతను ఇదివరకటి రంగడు కాదని నీలవేణి తేల్చిచెప్పినా వినకుండా మీదకు వస్తుంటే, ఆమె ఆగ్రహించి కనకదుర్గా మాత త్రిశూలంతో అతని కళ్ళు పీకేయబోతుంది. దుర్గ ప్రత్యక్షమై చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజల అభిప్రాయం అడుగుతుంది. ప్రజలు వాడి వాదన వినకుండానే వాణ్ని ఎన్‌కౌంటర్ చేయాలి అనడం ద్వారా మన సంఘంలోని మాస్ హిస్టీరియా బట్టలు విప్పుతాడు దర్శకుడు. తల్లి ఆదేశం ప్రకారం నీలవేణి రంగణ్ణి క్షమించి వెళ్ళిపొమ్మంటే, నీలవేణి మీది కోరికను, ప్రేమను చంపుకోలేని రంగడు తీవ్ర మానసిక సంఘర్షణలో తన కళ్ళు తానే పొడుచుకుంటాడు. మళ్ళీ గుడ్డివాడై తన అంధ భిక్షక గుంపులో కలిసిపోతాడు. చీకటిలో నడిచేవారు జాగ్రత్తగా వెలుగువైపు నడవాలని చేసే నాటకారంభ హెచ్చరికతో నాటకం ముగుస్తుంది. క్లైమాక్స్‌లో షేక్స్పియర్ వంటి వారు వాడిన సొలిలాక్వీ (ఆత్మభాషణం)ని వాడడం, అది కూడా శ్రీశ్రీ కవితను పునర్నిర్మించి వాడడం, ఒక అద్భుతం. పతాక సన్నివేశం ప్రఖ్యాత గ్రీకు విషాదాంత నాటకకర్త సొఫోక్లిస్ రాసిన 'ఈడిపస్ రెక్స్' నాటకంలోని అపరాధ భావ సంఘర్షణతో ఈడిపస్ తన కళ్ళు తానే పొడుచుకుని గుడ్డివాడు అవడాన్ని గుర్తుకు తెచ్చింది.

ఈ నాటకం భారతీయ సంస్కృత, జానపద కథాగాన శైలినీ, నృత్యరూపక శిల్పాన్ని మిశ్రమించుకున్న ఒక సరికొత్త ఆధునికానంతర నాటక శైలిని సృష్టిస్తుంది. ప్రేక్షకుడిని దుఃఖ, బీభత్స రసాత్మకంగా రంజింప చేస్తుంది. పౌరాణిక, తాత్విక లక్షణాలతో పాటు సామాజిక, వ్యక్తిగత సంఘర్షణను, రాజకీయ దృక్కోణాన్ని కళాత్మకంగా ప్రదర్శించడం కోసం దర్శకుడు కర్ణాటక యక్షగానన్నీ, తెలంగాణ జానపద రీతుల్ని, నిర్వచనంలో ఇమడని మనిషి ఎత్తు కనకదుర్గ విగ్రహాన్నీ, అద్భుత కాంతివిన్యాస వైభవాన్నీ, కవితాత్మక--ప్రతీకాత్మక--చిత్రాత్మక రసమయ సంభాషణలనూ వాడుకున్నాడు. కళ్ళు వచ్చిన రంగడు తన అంధ ప్రేయసికి ప్రకృతి సౌందర్యం చూపించే దృశ్యంలో వేదికపై చంద్రుడినీ, నదినీ, పూలతోటను ఒకేసారి సృష్టించడం నాటకానికి తలమానికం. ఇక్కడ దేవులపల్లిని వాడుకోవడం అపురూపం. కనకదుర్గకు కర్ణాటక యక్షగాన దుస్తులు, ఆహార్యం, ఛండే దరువులకు నాట్యం, ఫైబర్ దుర్గ మాయమై నటి దుర్గ ప్రత్యక్షమవడం మనకు మహానుభూతి. ఈ నాటకం శ్రీనివాస్ దెంచనాలను మరొక్కసారి జాతీయస్థాయి దర్శకుడిగా నిలబెట్టింది. ఈ నాటకంలోని ప్రయోగాలు భవిష్యత్తు ప్రయోక్తలకు, నాటక రచయితలకు, ప్రయోగకర్తలకు మార్గదర్శకంగా ఉంటాయి.అటు ఆధునికానంతర కవిత్వంలోనూ, ఇటు నాటక రంగంలోను నలభై రెండేళ్ళుగా కృషి చేస్తున్న దెంచనాలకు ఈ రెండు తప్ప వేరే ప్రపంచాలు లేవు.

## డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు

154 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించి, మెరిట్ కమ్ రోస్టర్ విధానంలో ఫలితాలను వెల్లడించామని, అభ్యర్థుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక కమిటీలు కూడా ఏర్పాటు చేశామని చెప్పారు.

**ఎలాంటి లోపాలు లేవు**

నోటిఫికేషన్‌లో గానీ, నియామకాల్లో గానీ ఎలాంటి లోపాలు లేవని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొందరు ఉద్దేశపూర్వకంగా కోర్టు కేసులు వేసి అడ్డంకులు సృష్టించారని, కూలీలతో ఫేక్ ప్రదర్శనలు చేయిస్తూ అభ్యర్థుల ప్రతిభను కించపరుస్తున్నారని, దీనిపై ఉపాధ్యాయులే స్వయంగా రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు.

**అసెంబ్లీ చర్చకు సవాల్**

ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు మాత్రమే జవాబుదారీగా ఉంటుందని స్పష్టం చేశారు. డీఎస్సీ అంశంపై చర్చించే ధైర్యం ఉంటే సభకు రావాలని, అసెంబ్లీలో వాస్తవాలు మాట్లాడకుండా బయట అనవసర వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు.

**జవాబుదారీతనమే ప్రాధాన్యం**

ప్రజల పట్ల పూర్తి బాధ్యతతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, భవిష్యత్తులోనూ విద్యా విధానంలో మరింత పారదర్శకత తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## డీఎస్సీపై మాట్లాడే అర్హత
# వైకాపాకు లేదు

**అమరావతి, ఆగష్టు 17 :**

ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ పేరుతో ఆశలు చూపి మోసం చేసిన వైకాపాకు, బొత్స సత్యనారాయణకు డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. శాసనమండలిలో బొత్స చేసిన వ్యాఖ్యలకు ఆయన బదులిచ్చారు.

**కోర్టు కేసులతో అడ్డంకులు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు చేపడితే, ఆ ప్రక్రియను అడ్డుకునేందుకు వైకాపా 300 కేసులు వేసిందని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగాలు ఇవ్వకుండా, ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తుంటే అడ్డుకోవడం వారి ద్వంద్వ వైఖరిని చూపుతోందని తెలిపారు.

**చర్చకు సిద్ధం**

డీఎస్సీపై శాసనమండలిలో ఎప్పుడైనా సమగ్ర చర్చకు సిద్ధమని, వైకాపా పాలనలోని నిర్వాకాలపై బుక్‌లెట్ ఇస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల శ్రమను కించపరచవద్దని, నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయం చేయడం మానుకోవాలని తెలిపారు.

## అమరావతి పనులు వేగవంతం

**అమరావతి, ఆగష్టు 17 :**

అమరావతి రాజధానిలో 119 ప్రధాన మౌలిక వసతుల ప్రాజెక్టులకు గాను 97 పనులు ప్రారంభమయ్యాయని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. వివిధ ఆర్థిక సంస్థల ద్వారా రూ.41,187.70 కోట్ల రుణాలు సమీకరించామని పేర్కొన్నారు.

**ప్లాట్ల కేటాయింపు పూర్తి**

ల్యాండ్ పూలింగ్ కింద 30,173 మంది రైతులకు 71,299 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు 98 శాతం పూర్తయిందని, వాటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. రైతులకు ఇప్పటివరకు రూ.2,248.02 కోట్ల కౌలు చెల్లించినట్లు మంత్రి వివరించారు.

**గ్రామాల్లో మౌలిక వసతులు**

రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి పనులు చేపడుతున్నామని, ఆగస్టు 27న టెండర్లు ఖరారు చేస్తామని తెలిపారు. ఆర్అండ్‌బీ రోడ్ల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

## 22ఏ అప్‌డేట్‌లో పొరపాటు..

హైదరాబాద్: ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 అప్లికేషన్లు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో పొంగులేటి మాట్లాడారు. "22ఏ భూములపై నాలుగు జిల్లాల్లోని అధికారులతో కలిసి చర్చించాం. గతంలో ఆ భూములు యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగింది. అధికారుల తరఫున క్షమాపణలు కోరుతున్నాం. ప్రైవేట్ ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలి. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దు" అని పొంగులేటి అన్నారు.

## ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

2026: మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను తెలంగాణ కేకేసీ యూనియన్ ప్రతినిధులు కలిసి ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సమస్యలను ఇప్పటికే కేబినెట్‌లో చర్చించామని తెలిపారు. త్వరలోనే రవాణా శాఖ తరఫున కార్మిక శాఖతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆటో కార్మికుల సంక్షేమం కోసం హామీ ఇచ్చిన విధంగా వీలైనంత త్వరలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

ఆటో ఛార్జీల పెంపుపై పరిశీలన

ఆటో ఛార్జీలను పెంచాలని ఆటో కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయని మంత్రి తెలిపారు. 2012లో ఆటో ఛార్జీలు పెరిగాయని, దాదాపు 14 సంవత్సరాలుగా ఛార్జీల పెంపు జరగలేదన్నారు. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు వాహనాల ధరలు, నిర్వహణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఆటో కార్మికుల ఇబ్బందులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని చెప్పారు.

అయితే ప్రయాణికులపై అదనపు భారం పడకుండా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలపై దుష్ప్రచారం చేయొద్దు

ఆర్టీసీ తరఫున ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసి ఆర్టీసీనే ఆటోలు నడుపుతుందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

ఆటో కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా ఆర్టీసీకి ఎలాంటి ఆలోచన లేదని తేల్చి చెప్పారు. ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేయదని స్పష్టంగా పేర్కొన్నారు.లాస్ట్ మైల్ కనెక్టివిటీపై దృష్టిలాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ, రైల్వే, మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థలను పరస్పరం అనుసంధానం చేసి ప్రయాణికులకు ఇంటి నుంచి బయలుదేరినప్పటి నుంచి తిరిగి ఇంటికి చేరే వరకు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.ఆర్టీసీ రైళ్లు కొనుగోలు చేయదని, రైల్వే సంస్థలు ఆటోలు కొనుగోలు చేయవని, అదే విధంగా ఆర్టీసీ కూడా ఆటోల కొనుగోలుకు వెళ్లదని మంత్రి స్పష్టం చేశారు.డీజిల్, పెట్రోల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు రూ.1.50 లక్షల సాయం

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసు..

మొదటిపేజీ తరువాయి

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి ఊరట లభించింది. ఈ కేసులో నివేదికను అలహాబాద్ హైకోర్టులో సమర్పించొద్దని ఈడీ, సీబీఐలకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణ జరిగేవరకు ముందుకు తీసుకువెళ్లొద్దని అలహాబాద్ హైకోర్టుకు సూచించింది. ఆగస్టు 20న జరగాల్సిన విచారణను వాయిదా వేయాలని ఆదేశించింది. ఈ విషయం అంత తీవ్రమైనదైతే.. ఇన్నాళ్లూ దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనం వహించాయని ప్రశ్నించింది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని కర్ణాటకకు చెందిన భాజపా నేత దర్యాప్తు సంస్థలకు చేసిన ఫిర్యాదుపై గతంలో అలహాబాద్ హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ఆరోపణలపై దర్యాప్తు చేసి, నివేదిక సమర్పించాలని ఈడీ, సీబీఐలను ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ.. రాహుల్ గాంధీ సుప్రీం కోర్టు (ాబజూతీవఎవ జశీబతీ)ను ఆశ్రయించారు. కేసును దిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణను వాయిదా వేయాలని ఆదేశించింది.

## బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం అడ్డుకోగలదా ? - సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

ఐఏఎస్ మాజీ అధికారి ఈఏఎస్ శర్మ నేతృత్వంలోని ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు ఈ చట్టాన్ని సవాల్ చేశారు.

అణు ప్రమాదం జరిగితే బాధ్యత వహించే సంస్థలపై పరిమితుల (శాంతి చట్టం ద్వారా) వల్ల.. భద్రత విషయంలో నిర్లక్ష్యానికి అవకాశం ఉంటుందని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. వాదనలు విన్న చీఫ్ జస్టిస్ (జస్ట్రఐవట జీబర్‌ఐఎవ) సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. "ప్రమాద బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించకుండా ఆ చట్టం అడ్డుకోగలదా?" అని కేంద్రాన్ని ప్రశ్నించింది. ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించి అణు విద్యుత్ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకే ఈ పరిమితిని విధించినట్లు అభిప్రాయపడింది. అణు ప్లాంట్ల పర్యవేక్షణ సంస్థ నియామకాల్లో పారదర్శకతపై కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నియంత్రణ సంస్థ సభ్యుల నియామకంలో ప్రయోజనాల సంఘర్షణ (జశీఅటశ్రీఱష్ శీట ×త్‌వతీవర్) ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కీలక అంశాలపై తదుపరి విచారణలో కేంద్రం ఇచ్చే వివరణపై స్పష్టత రావాల్సి ఉంది. అణు రియాక్టర్లకు సంబంధించి 'సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ' (శాంతి) చట్టం-2025 ముసాయిదా నిబంధనలను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన సంగతి తెలిసిందే.

## ఆ ఉగ్ర నెట్‌వర్క్‌ను భూస్థాపితం చేశాం: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

ఐఎస్ఐ మద్దతు కలిగిన షహజాద్ భట్టీ నెట్‌వర్క్ అనే ఉగ్రవాద గ్రూప్‌ను నాశనం చేసినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే.. ఆ గ్రూప్‌నకు చెందిన 200 మందికిపైగా సభ్యుల్ని అరెస్టు చేసినట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తద్వారా దాని విధ్వంసకర దాడుల ప్రణాళికలను భగ్నం చేసినట్లు తెలిపారు. ఉగ్రవాదం విషయంలో భారత్ కఠిన వైఖరికి ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు.

"షహజాద్ భట్టీ నెట్‌వర్క్‌కు అనేక ఉగ్ర కార్యకలాపాల్లో ప్రమేయం ఉంది. ఈ క్రమంలోనే భారత భద్రతా దళాలు ఇటీవల 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో సమన్వయంతో కూడిన ఆపరేషన్‌లు నిర్వహించాయి. 200 మందికిపైగా ఆపరేటివ్‌లను అరెస్టు చేసి.. భట్టీ నెట్‌వర్క్‌ను నాశనం చేశాయి. ఐఎస్ఐ నిధులతో నడిచే ఈ గ్రూప్ నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆయుధ ఫ్యాక్టరీ గుర్తులున్న గ్రెనేడ్లు, పిస్టళ్లు, తూటాలు, గూఢచర్యం కోసం ఉపయోగించిన సీసీటీవీ కెమెరాలు సహా పెద్దఎత్తున సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి" అని అమిత్ షా తెలిపారు.

ఇదిలా ఉండగా.. గత నెలలో మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) రాష్ట్రవ్యాప్తంగా ఓ భారీ ఆపరేషన్‌ను చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్థాన్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్ షహజాద్ భట్టీతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై 112 మందిని అధికారులు ప్రశ్నించారు. గ్యాంగ్‌స్టర్ భట్టీ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారా దేశ వ్యతిరేక కార్యకలాపాల వైపు యువతను ఆకర్షించడానికి, వారిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఏటీఎస్ అధికారి ఒకరు తెలిపారు.

ప్రభుత్వ వివరాల ప్రకారం.. షహజాద్ భట్టీ నెట్‌వర్క్ (ాదీచీ) అనేది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక ఉగ్రవాద గ్రూప్. భారత్‌లో పలు బాంబు దాడులు, హత్యల వెనుక దీని హస్తం ఉంది. పోలీస్, రక్షణ, మతపరమైన ప్రదేశాలను రెక్కీ చేసేందుకు, గూఢచర్యం కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు స్థానిక మధ్యవర్తులకు డబ్బు చెల్లిస్తోంది. భట్టీపై ఎన్ఐఏ పలు కేసులను దర్యాప్తు చేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో అతడిని పరారీలో ఉన్న నిందితుడిగా పేర్కొంటూ ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసింది.

# ఏఈ కుటుంబం
# ఆత్మహత్యాయత్నం..

బాలుడికి అవసరమైన వైద్య సాయం అందించి పూర్తి స్థాయిలో కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గం ఉంటుందని, క్షణికావేశం, మానసిక ఒత్తిడికిలోనై ఎవరూ ప్రాణాలు తీసుకునే నిర్ణయాలు తీసుకోవద్దని పవన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బెదిరింపులు, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు తక్షణమే పోలీసులు, సంబంధిత అధికారులను సంప్రదించి చట్టపరమైన సహాయం పొందాలన్నారు. ప్రాణం అమూల్యమైందని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయాలనే కుట్ర

మీ తప్పులకు ప్రభుత్వ అధికారులు బలి కావాలా?
తప్పు మీరు చేస్తే శిక్ష వారు అనుభవించాలా?
కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయాలనే కుట్ర బయటపడటంతో ఆ తప్పును అధికారులపైకి నెట్టే ప్రయత్నం మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్నారు. 22ఏ నిషేధిత భూముల విషయంలో భూదందా వెలుగులోకి రావడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి "సారీ" అంటూ తప్పించుకుని, అధికారులపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారనీ ధ్వజమెత్తారు ప్రజల జీవితాలతో ముడి పడి ఉన్న అంశాల్లో సరిదిద్దుకోలేని తప్పు చేసి, "సారీ" చెప్పి తప్పించుకుంటే సరిపోదు రేవంత్ రెడ్డికళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఇక రావేమోనని పేదలు ఆందోళన చెందుతున్నారు. 22ఏ నిషేధిత భూముల వ్యవహారంతో ఎంతోమంది మానసిక వేదనకు గురయ్యారనీ
బాధ్యులైన అధికారులపై మీరు చర్యలు తీసుకోవడం కాదు.. మీ నిర్లక్ష్యం, మీ ప్రభుత్వ వైఫల్యంపై ముందు చర్యలు తీసుకోవాలి.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం ఆగస్ట్ 17, 2026

# రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా మండల స్థాయి ప్రజావాణి

- 565 మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో మండల స్థాయి ప్రజావాణి
- మొత్తం 5,410 వినతుల స్వీకరణ -- 10,753 మంది అధికారుల హాజరు
- జిన్నారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోనూ ప్రజావాణి నిర్వహణ
- ప్రజావాణి రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్

**హైదరాబాద్ ఆగస్టు 17 జన తెలంగాణ**
రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం విజయవంతమైంది. ప్రజల సమస్యలను వారి మండల స్థాయిలోనే నేరుగా స్వీకరించి, వాటికి పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.
రాష్ట్రంలోని మొత్తం 565 మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో మండల స్థాయి ప్రజావాణి నిర్వహించగా, సంగారెడ్డి జిల్లాలోని జిన్నారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 566 మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించినట్లయిందని ప్రజావాణి రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్ తెలిపారు.

### 5,410 వినతుల స్వీకరణ
మండల స్థాయి ప్రజావాణికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి మొత్తం 5,410 వినతులు (పిటిషన్లు) అందాయి. ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చి, వాటి పరిష్కారం కోసం వినతులను సమర్పించారు.
ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని అధికారులు స్వీకరించి, సమస్య స్వభావాన్ని పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకునే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజావాణి కోసం అధికారులు శాఖ వారిగా డెస్క్ లు, హెల్ప్ డెస్క్ ను, మంచినీటి సౌకర్యాలు కల్పించారు.

### 10,753 మంది అధికారులు హాజరు
మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 10,753 మంది అధికారులు హాజరయ్యారు. ప్రజలు సమర్పించిన వినతులను నేరుగా స్వీకరించడంతో పాటు, ఆయా సమస్యలకు సంబంధించిన వివరాలను తెలుసుకుని పరిష్కారానికి అవసరమైన చర్యలపై అధికారులు దృష్టి సారించారు.

### జిల్లాల వారీగా వినతుల స్వీకరణ
రాష్ట్ర వ్యాప్తంగా ఒక జిల్లాకు సగటున 164 వినతులు అందాయి.
జిల్లాల వారీగా అత్యధికంగా వినతులు అందిన జిల్లాగా కరీంనగర్ జిల్లా నిలిచింది. కరీంనగర్ జిల్లాలో మొత్తం 704 వినతులు స్వీకరించబడ్డాయి.
అలాగే, ఒక మండలానికి సగటున అత్యధిక వినతులు అందిన జిల్లాగా కూడా కరీంనగర్ జిల్లా ముందంజలో ఉంది. కరీంనగర్ జిల్లాలో ఒక్కో మండలానికి సగటున 47 వినతులు అందాయి.

### ప్రజలకు మరింత చేరువగా ప్రజావాణి
మండల స్థాయిలోనే ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించడం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియను ప్రజలకు మరింత చేరువ చేయడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.
ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా లేదా రాష్ట్ర స్థాయి కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానిక స్థాయిలోనే సంబంధిత అధికారులకు తమ సమస్యలను వివరించే అవకాశం మండల స్థాయి ప్రజావాణి ద్వారా లభించింది.
ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి, వాటిని పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

### ప్రజలు, అధికారుల నుంచి విశేష స్పందన
మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి, అధికారుల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వినతులు సమర్పించగా, అధికారులు కూడా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేశారు.
మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 566 మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడి, 5,410 వినతులు స్వీకరించబడ్డాయి. ప్రజలు మరియు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.
మండల స్థాయిలోనే ప్రజల సమస్యలను స్వీకరించి, వాటికి వేగవంతమైన పరిష్కారం అందించడమే ప్రజావాణి ప్రధాన లక్ష్యం.

# బీ జే పి లో భారీ చేరిక లు

**హైదరాబాద్ ఆగస్టు 17 జన తెలంగాణ**
తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు
రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో జరిగిన చేరికలు
ఎన్. రామచందర్ రావు మాట్లాడుతూ
నాకు ఎంతో సంతోషంగా ఉంది. సమాజంలోని వివిధ వర్గాలు, వివిధ రంగాలకు చెందిన ఎంతో మంది భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి విధానాలు, నాయకత్వం పట్ల ప్రభావితమై మరింత మంది బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారు.
అదేవిధంగా అల్వాల్ ప్రాంతానికి చెందిన పలువురు స్థానిక సామాజిక కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారు. ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన పలువురు వెనుకబడిన వర్గాల నాయకులు, బీసీ నాయకులు కూడా బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారు.
ఈరోజు జరుగుతున్న ఈ చేరికల సందర్భంగా నేను ఒక విషయం చెప్పదలుచుకున్నాను.
మనందరికీ తెలిసిందే---భారత స్వాతంత్ర్య సమరంలో కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తినిచ్చిన నినాదం, గేయం 'వందే మాతరం'.
వందే మాతరం ఆలాపన సందర్భంగా సోనియా గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు వ్యవహరించిన తీరు తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. వందే మాతరం ప్రారంభ చరణాలు ఆలపించిన అనంతరం, పూర్తి గేయాన్ని కొనసాగించకుండా ఆపాలని సోనియా గాంధీ అసహనం వ్యక్తం చేసినట్లు కనిపించింది. రాహుల్ గాంధీ కూడా గేయాన్ని ముగించాలని సంకేతం ఇచ్చినట్లు కనిపించగా, చివరకు ఆలాపన కొనసాగించాలని వారికి చెప్పాల్సి వచ్చింది.
మనమందరం చూసిన ఆ దృశ్యాలు అత్యంత కలవరపరిచేవి. వందే మాతరం ఆలపిస్తున్న సమయంలో మల్లికార్జున ఖర్గే గారు, రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ అగ్రనేతలు వ్యవహరించిన తీరును దేశ ప్రజలు గమనించారు. దేశం పట్ల, జాతీయ చిహ్నాల పట్ల, మన జాతీయ గేయానికి ఇవ్వాల్సిన గౌరవం పట్ల వారికి ఉన్న నిబద్ధతపై వారి ప్రవర్తన తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. కాంగ్రెస్ పార్టీకి దేశం కంటే ఒక కుటుంబమే ముఖ్యమన్న భావన వారి తీరుతో స్పష్టమవుతోంది.
కేరళ అసెంబ్లీలో కూడా వందే మాతరం ఆలపించకపోవడం వంటి ఘటనలను మనం గమనించాలి. మన జాతీయ గేయాన్ని అవమానించే విధంగా కాంగ్రెస్ నాయకులు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం, ఖండించదగ్గ విషయం.
దేశాన్ని విభజించాలని ప్రయత్నించే కొన్ని శక్తులు ఉన్నాయి. విద్యార్థులు, యువతను ప్రభావితం చేసి వారి ఆలోచనలను దేశ వ్యతిరేక దిశగా మళ్లించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అడవుల్లో నక్సలిజం తగ్గుముఖం పడుతున్న సమయంలో, మేధావుల ముసుగులో తిరిగే ఈ 'అర్బన్ నక్సల్స్' యువతను ప్రభావితం చేసి కొత్త తరాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మనం అప్రమత్తంగా ఉండాలి.
"అఫ్జల్ హమ్ షర్మిందా హై, తేరే ఖాతిల్ జిందా హై" వంటి నినాదాలు, దేశాన్ని ముక్కలు చేయాలనే భావజాలాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలు అత్యంత ఆందోళనకరం. దేశ ఐక్యత, సమగ్రతను దెబ్బతీయాలని చూస్తున్న 'టుక్డే-టుక్డే' భావజాలాన్ని పెంచిపోషించే శక్తులను మనం గుర్తించాలి. వారు భారత్‌ను విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తున్నారు---ఈ విషయాన్ని ముఖ్యంగా యువత అర్థం చేసుకుని, గుర్తించాలి.
ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలోనే ఈరోజు ఇంత పెద్ద సంఖ్యలో మీరు భారతీయ జనతా పార్టీలో చేరడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. దేశ ఐక్యత, జాతీయత, దేశ అభివృద్ధి కోసం ముందుకు వచ్చి బీజేపీలో చేరుతున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతం.

# కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట బి ఎం ఎస్ ఆందోళన...

**కరీంనగర్ ఆగస్టు 17 జన తెలంగాణ**
కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్.) ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బి.ఎం.ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పప్పుల సురేష్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల భవిష్య నిధి-95 (ఇ.పి.ఎఫ్.-95) కనీస పెన్షన్‌ను రూపాయలు వెయ్యి నుండి 7,500కు పెంచాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల



జీవోను సవరించి కనీస వేతనం 25,000 కల్పించాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికులకు జీవన భృతి 4,000 కల్పించి, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగుల భవిష్య నిధి (ఇ.పి.ఎఫ్.) వేతన పరిమితిని 15 వేల నుంచి 30 వేలకు పెంచాలని, అలాగే ఉద్యోగుల రాజ్య బీమా (ఇ.ఎస్.ఐ.) వేతన పరిమితిని 21 వేల నుంచి 42 వేలకు పెంచాలని అన్నారు. వీధి వ్యాపారులపై మున్సిపల్ అధికారుల వేధింపులను అరికట్టాలని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి వీధి వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో బి.ఎం.ఎస్. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.ఎం.ఎస్. జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, రేణికుంట శంకర్, నక్క అరుణ్, నోముల ప్రసాద్, విష్ణు ఆకుల తిరుపతి, మురళి, రవి, కుమార్ శ్యామల, సునీత తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు



**హైదరాబాద్ ఆగస్టు 17 జన తెలంగాణ**
మీ తప్పులకు ప్రభుత్వ అధికారులు బలి కావాలా?
తప్పు మీరు చేస్తే శిక్ష వారు అనుభవించాలా?
కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయాలనే కుట్ర బయటపడటంతో ఆ తప్పును అధికారులపైకి నెట్టే ప్రయత్నం మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్నారు.
22ఏ నిషేధిత భూముల విషయంలో భూదందా వెలుగులోకి రావడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి "సారీ" అంటూ తప్పించుకుని, అధికారులపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారనీ ధ్వజమెత్తారు
ప్రజల జీవితాలతో ముడి పడి ఉన్న అంశాల్లో సరిదిద్దుకోలేని తప్పు చేసి, "సారీ" చెప్పి తప్పించుకుంటే సరిపోదు రేవంత్ రెడ్డి
కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఇక రావేమోనని పేదలు ఆందోళన చెందుతున్నారు. 22ఏ నిషేధిత భూముల వ్యవహారంతో ఎంతోమంది మానసిక వేదనకు గురయ్యారనీ బాధ్యులైన అధికారులపై మీరు చర్యలు తీసుకోవడం కాదు.. మీ నిర్లక్ష్యం, మీ ప్రభుత్వ వైఫల్యంపై ముందు చర్యలు తీసుకోవాలి.
ప్రభుత్వ అధికారులపై మీరు సీరియస్‌గా ఉండటం కాదు.. తెలంగాణ ప్రజలు మీ ప్రభుత్వంపై సీరియస్‌గా ఉన్నారన్నారు
కర్రు కాల్చి వాత పెట్టేందుకు తగిన సమయం కోసం ఎదురు చూస్తున్నారు.
మీరు ఎన్ని సార్లు సారీ చెప్పినా ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు. కళ్యాణ లక్ష్మి పథకం ఆగకూడదు. రాష్ట్రవ్యాప్తంగా నిషేధిత జాబితా నుంచి భూహక్కుదారుల భూములను తొలగించి, వారికి పూర్తి హక్కులు కల్పించాలనీ డిమాండ్ చేశారు

# తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

**మీసేవ ఆధ్వర్యంలో 'మీటికెట్' యాప్ రూపకల్పన : ఒకే డిజిటల్ వేదికపైకి ప్రజారవాణా సేవలు**
**ఆర్టీసీ, మెట్రో, ఆటో, క్యాబ్ సేవలు ఇకపై ఒకే యాప్‌లో...**
**'ఆర్టీసీ సొంతంగా ఆటోలు నడుపుతుంది' అనే వార్తల్లో నిజం లేదు: యాజమాన్యం స్పష్టత**

**హైదరాబాద్ ఆగస్టు 17 జన తెలంగాణ**
ఎప్పటికప్పుడు సరికొత్త ఆలోచనలతో ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలు అందిస్తోన్న టీజీఎస్ ఆర్టీసీ
రాష్ట్రంలో ప్రజారవాణా వ్యవస్థను మరింత ఆధునీకీకరించింది... ప్రయాణీకులకు వేగవంతమైన, సులువైన సేవలు అందించేందుకు మీసేవ ద్వారా వినూత్నంగా 'మీటికెట్' (వీవమఅఎెవ్) యాప్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ప్రయాణ రంగానికి సంబంధించిన అన్ని రకాల సేవలను ఒకే డిజిటల్ గొడుగు కిందికి తీసుకురావడమే లక్ష్యంగా ఈ యాప్‌ను రూపొందిస్తున్నారు.
'మీటికెట్' యాప్ ముఖ్య విశేషాలు : ఒకే టికెట్‌తో బహుళ ప్రయాణ సౌకర్యం :
ఆర్టీసీ (=ఁజ), మెట్రో (వీవ్‌తీశీ), ఆటోలు మరియు క్యాబ్స్ (ఝఎం) వంటి అన్ని ప్రధాన రవాణా వ్యవస్థలు ఈ యాప్‌లో అనుసంధానమవుతాయి. ప్రయాణీకుడు ఒకే చోట ఆర్టీసీ లేదా మెట్రో టికెట్‌తో పాటు, తన గమ్యస్థానానికి తగినట్లుగా ఆటో లేదా క్యాబ్‌ను కూడా ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు.
చెల్లింపులు సులభతరం -- సమయ ఆదా :
ప్రయాణికులు చెల్లించిన రుసుమును ఆయా రవాణా విభాగాలు/భాగస్వాములకు ఎప్పటికప్పుడు ఆటోమేటిక్‌గా జమ చేసే ఆధునిక చెల్లింపుల వ్యవస్థ ఇందులో అందుబాటులో ఉంటుంది. 'మీటికెట్' అనేది ఒక ఉమ్మడి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌గా పనిచేస్తుంది. దీని ద్వారా ఆటో, క్యాబ్ డ్రైవర్లతో పాటు ఇతర రవాణాదారులు భాగస్వాములుగా చేరి, ప్రయాణీకులకు నేరుగా సేవలు అందించి లబ్ధి పొందవచ్చు.
వినియోగదారుడు తనకు కావలసిన రవాణా విధానాన్ని ఎంచుకుని, ఒకే టికెట్/యాప్ ద్వారా సమగ్రమైన ప్రయాణ అనుభవాన్ని పొందేందుకు ఈ విధానం దోహదపడుతుంది. అదేవిధంగా ప్రయాణికుడు చెల్లించిన డబ్బు ఆయా రవాణా విభాగాలకు ఎప్పటికప్పుడు చెల్లించడం జరుగుతుంది.
'ఆర్టీసీ ఆటోలు నడపబోతోంది అనే ప్రచారానికి తెర : టీజీఎస్ ఆర్టీసీకి అలాంటి ఆలోచన లేదు.
ఆర్టీసీ సొంతంగా ఆటోలను కొనుగోలు చేసి నడుపుతుంది" అని ఇటీవల సోషల్ మీడియా, కొన్ని పత్రికలు, ఇతర వేదికల్లో జరుగుతున్న ప్రచారాలపై ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా స్పందించింది. ఆర్టీసీ స్వయంగా ఆటోలను కొనుగోలు చేయడం కానీ, వాటిని నిర్వహించడం కానీ చేయదని, భవిష్యత్తులో కూడా అలాంటి ప్రతిపాదన ఏదీ లేదని యాజమాన్యం తేల్చిచెప్పింది. ప్రయాణీకులు మరియు ఆటో డ్రైవర్లు ఎలాంటి అపోహలకు గురికావద్దని టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం కోరింది.

# విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన అంశాలపై కొన్ని పత్రికల్లో ప్రచురితమైన కథనాల నేపథ్యంలో టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ స్పందించారు .

**హైదరాబాద్ ఆగస్టు 17 జన తెలంగాణ**
టీజీఎస్పీడీసీఎల్ సంస్థ రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన విద్యుత్ సేవలు అందించడంలో ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, సంస్థకు ప్రజల్లో మంచి పేరు, విశ్వసనీయత ఉందని సీఎండీ తెలిపారు.
పలు ప్రాంతాలకు సంబంధించిన విద్యుత్ కనెక్షన్లు, అనుమతులు తదితర అంశాలపై పలు పత్రికల్లో వచ్చిన వార్తలను సంస్థ అత్యంత సీరియస్‌గా తీసుకుందని పేర్కొన్నారు.
ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విజిలెన్స్ విచారణ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. విచారణలో వాస్తవాలు, బాధ్యతలు, విధి నిర్వహణలో ఏవైనా లోపాలు జరిగాయా అనే అంశాలను సమగ్రంగా పరిశీలిస్తామని చెప్పారు.
అధికారులు గానీ, ఉద్యోగులు గానీ ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి ఉంటే, వారి హోదా ఏదైనా సరే కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని సీఎండీ స్పష్టం చేశారు. సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు.
ప్రజల విశ్వాసమే టీజీఎస్పీడీసీఎల్‌కు అతిపెద్ద బలమని, విద్యుత్ సేవలందించడంలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పరిపాలనకు సంస్థ కట్టుబడి ఉందని తెలిపారు. విచారణ పూర్తయిన అనంతరం వాస్తవాలను ప్రజల ముందుంచి, అవసరమైన పరిపాలనా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.
అదేవిధంగా, వినియోగదారుల ఫిర్యాదులను మరింత పారదర్శకంగా స్వీకరించి పరిష్కరించేందుకు కస్టమర్ రిలేషన్ మేనేజర్ సెల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు .
ఇటీవల మౌలాలి--ఉప్పల్ ఐసీఎస్సీ (×ఙజ) కేంద్రాన్ని తనిఖీ చేసిన సందర్భంగా వినియోగదారులు విద్యుత్ సేవలకు సంబంధించిన ఏవైనా అవకతవకలు, ఫిర్యాదులు లేదా ఇబ్బందులను నేరుగా తెలియజేసే విధంగా ప్రత్యేక వ్యవస్థ అవసరమని భావించినట్లు పేర్కొన్నారు.
కొండాపూర్ ప్రాంతానికి సంబంధించిన అంశంపై వాస్తవాలను వెలికితీసి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడంలో సంస్థ ఎలాంటి వెనుకంజ వేయదని తెలిపారు.
సంస్థ ప్రతిష్ఠను కాపాడటం, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడం మా ప్రథమ కర్తవ్యం. ఎవరైనా తప్పు చేసి ఉంటే శాఖాపరంగా కఠిన చర్యలు తప్పవు అని సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

# మృత్యువులోనూ వీడని బంధం.. బావిలో పడి అన్నదమ్ముల మృతి

సంతకవిటి: బావిలోని మోటారు బాగుచేసే క్రమంలో లోపలికి దిగిన తమ్ముడు తిరిగి రాకపోవడంతో తీసేందుకు దిగిన అన్న ఊపిరాడక మృతిచెందిన ఘటన విజయనగరం జిల్లా సంతకవిటి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం మజ్జిలపేటకు చెందిన మొజ్జాడ అసిరినాయుడు, వరలక్ష్మి దంపతుల కుమారులు ఎం.రామకృష్ణ (25) పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నాడు. ఎం. విష్ణుమూర్తి (23) అగ్నివీర్ శిక్షణ పూర్తి చేసుకున్నాడు. హైదారాబాద్‌లో ఉంటున్నారు. ఈనెల 9న ఇద్దరూ కలిసి స్వగ్రామానికి వచ్చారు. సోమవారం తల్లితో కలిసి తాతగారి ఊరు సంతకవిటి మండలం పనసపేట వచ్చారు. ఇంట్లోని మోటారు పనిచేయడంలేదని అమ్మ, తాత చెప్పడంతో బాగుచేసేందుకు సిద్ధమయ్యారు.
బావిలోని పైపును చూసేందుకు తమ్ముడు విష్ణుమూర్తి దిగాడు. ఎంతసేపటికీ పైకి రాకపోవడంతో అన్న రామకృష్ణ బావిలోకి దూకాడు. ఇద్దరూ అపస్మారక స్థితికి చేరారు. వాల్తేరుకు చెందిన జి.కొండయ్య, జి.చిన్నవాడిని బంధువులు పిలిపించారు. వారు వచ్చి లోపలికి దిగారు. వారికీ ఊపిరి ఆడకపోవడంతో అప్రమత్తమై బయటకువచ్చారు. సంతకవిటి పోలీసులు, పొందూరు అగ్నిమాక సిబ్బంది వచ్చి పరిశీలించారు. ఇద్దరిని బయటకు తీశారు. మృతిచెందినట్లు నిర్ధరించారు. పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్. గోపాలరావు తెలిపారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సోమవారం ఆగస్ట్ 17, 2026

# పేదింటి ఆడబిడ్డల భరోసాను దెబ్బతీయొద్దు

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌ను కొనసాగించాలి: ఎమ్మెల్యే చింత ప్రభాకర్





పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలనుకొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన చేపట్టారు. ఎమ్మెల్యే చింతప్రభాకర్నాయకత్వంలో జరిగిన ఆందోళనలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

అనంతరం ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ పాండుకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హైకోర్టు తీర్పును సాకుగా చూపుతూ పథకాలపై అనిశ్చితి సృష్టించడం సరికాదన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పేద కుటుంబాలకు ఈ పథకాల ద్వారా గణనీయమైన ఆర్థిక సహాయం అందిందని, వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడంలో ఇవి కీలక పాత్ర పోషించాయని చింత ప్రభాకర్ పేర్కొన్నారు.

"ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మితో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకపోగా, ఇప్పటికే ఉన్న పథకాలకే ఎసరు పెట్టడం దారుణం" అనిఆయనవిమర్శించారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులకు నిధులు ఎప్పుడు విడుదల చేస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్నప్పటికీ సాయం కోసం అనేకమంది లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన తెలిపారు.

ప్రభుత్వం సమాధానం చెప్పాలి: మాణిక్‌రావు

ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ, పేదలకు ఉపయోగపడుతున్న పథకాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హైకోర్టులో కేసు విచారణ సందర్భంగా ప్రభుత్వం సరైనరీతిలోస్పందించలేదనిఆరోపించారు. "పథకం విషయంలో ప్రభుత్వం ఎందుకు సమర్థవంతంగా వాదనలు వినిపించలేదు? పేద ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన అంశంలో నిర్లక్ష్యం ఎందుకు?" అని ప్రశ్నించారు.

పేదల పథకాలను రక్షించడం మా బాధ్యత: చంటి క్రాంతి కిరణ్

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలని కోరారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన ఈ పథకాలను రద్దు చేసే ప్రయత్నాలను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. కళ్యాణ లక్ష్మి-- షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని, పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు వెంటనే నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# డాక్టర్ బండి కుమార్ కు వందేభారత్ అవార్డు ప్రదానం..

**-సంచలనాత్మక కథనాలకు కేరాఫ్..**
**-నాడు డాక్టరేట్, నంది అవార్డు..**
**నేడు వందే భారత్ అవార్డు..**
**-వెల్లు వెత్తుతున్న అభినందనలు..**



ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ కు అరుదైన గౌరవం దక్కింది. శనివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలోని పైడి జయరాజు ప్రివ్యూ థియేటర్ 2వ అంతస్తులో వారు నిర్వహించిన వందేభారత్ జాతీయ అవార్డుల ప్రదానం కార్యక్రమంలో భాగంగా పత్రికా రంగంలో సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ కి వందేభారత్ జాతీయ అవార్డును అందజేశారు. ప్రముఖ సినీ గేయ రచయిత జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, వంశీ ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ వంశీ రామరాజు, ప్రముఖ సినీ నటులు పోలాప్రగడ జనార్దన్ రావు (జెన్నీ), కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ, రాజ్ ఎంటర్ ట్రైనర్స్, సీఈఓ మునుకోటి డేవిడ్ రాజ్, వందేభారత్ మూవీ డైరెక్టర్ ఆనందలహరి సంస్థ కన్వీనర్ కళారత్న మల్లం రమేష్ చే ఈ అవార్డును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... తాను రాసిన వార్తలను, సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినందుకు వందేభారత్ జాతీయ సమైక్యత వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగడ్ల హనుమంత రావు, ఖమ్మం నియోజవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల వెంకటేశ్వర్లు, రఘునాధపాలెం మండల అధ్యక్షులు కేళోతు దేవ్ సింగ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, కోసూరి శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నేలకొండపల్లి మండల ఇంచార్జి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేత కమతం రామకృష్ణ, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొట్టం ఆదర్శ్, తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం, తెలంగాణ ఎరుకల సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ రవి, మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రామారావు, జర్నలిస్టు నాగార్జున, అధికారులు, జర్నలిస్ట్ మిత్రులు, ప్రజా సంఘాలు సన్మానించి, సత్కరించి, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఖర్గేను అవమానించడంపై సంగారెడ్డిలో కాంగ్రెస్ నిరసన

## కుల, మత విద్వేషాలను తిప్పికొడతాం: కాంగ్రెస్ నేతలు





కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన వేదికను ఉత్తరాఖండ్‌లో మరుసటి రోజు గంగాజలంతో 'శుద్ధీకరణ' చేయడాన్ని నిరసిస్తూ సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నేతల చర్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గంగేరి శ్రీహరి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ దీపక్ రాథోర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, నేరెళ్ల శారద, రియాజ్, దుద్దిళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఐబీ చౌరస్తా నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్యాంపు కార్యాలయం సమీపంలోని మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ ఐక్యత, సమగ్రత, సామాజిక సౌహార్దం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు నిరంతరం పోరాడతారని నాయకులు పేర్కొన్నారు.

దళితుడైనందుకే ఖర్గేను అవమానించారు: దీపక్ రాథోర్ఈ సందర్భంగా ఏఐసీసీ అబ్జర్వర్ దీపక్ రాథోర్ మాట్లాడుతూ, దేశం సాంకేతికంగా అభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతున్న సమయంలో కూడా బీజేపీ నేతలు కుల వివక్షకు పాల్పడటం దురదృష్టకరమన్నారు.

మల్లికార్జున ఖర్గే దళితుడు కావడం వల్లే ఆయన ప్రసంగించిన వేదికను 'శుద్ధీకరణ' పేరుతో శుభ్రం చేశారని ఆరోపించారు. కులం, మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విద్యార్థులు, యువతతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారాల కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం, సౌహార్దం కొనసాగేందుకు కాంగ్రెస్ నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. సంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడి ఎంపికపై కసరత్తు

కాంగ్రెస్ చేపట్టిన 'సంఘటన్ సృజన్' కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని దీపక్ రాఠోర్ వెల్లడించారు. మరో 5 నుంచి 7 రోజుల పాటు జిల్లాలో పర్యటించి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తామని తెలిపారు.

అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు.

# కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట బి ఎం ఎస్ ఆందోళన...

కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్.) ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బి.ఎం.ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పప్పుల సురేష్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల భవిష్య నిధి-95 (ఇ.పి.ఎఫ్.-95) కనీస పెన్షన్‌ను రూపాయలు వెయ్యి నుండి 7,500కు పెంచాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోను సవరించి కనీస వేతనం 25,000 కల్పించాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికులకు జీవన భృతి 4,000 కల్పించి, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగుల భవిష్య నిధి (ఇ.పి.ఎఫ్.) వేతన పరిమితిని 15 వేల నుంచి 30 వేలకు పెంచాలని, అలాగే ఉద్యోగుల రాజ్య బీమా (ఇ.ఎస్.ఐ.) వేతన పరిమితిని 21 వేల నుంచి 42 వేలకు పెంచాలని అన్నారు. వీధి వ్యాపారులపై మున్సిపల్ అధికారుల వేధింపులను అరికట్టాలని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి వీధి వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో బి.ఎం.ఎస్. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.ఎం.ఎస్. జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, రేణికుంట శంకర్, నక్క అరుణ్, నోముల ప్రసాద్, విష్ణు ఆకుల తిరుపతి, మురళి, రవి, కుమార్ శ్యామల, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**త్వరలో ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు**
**ఆటో కార్మిక సంఘాలు విజ్ఞప్తి మేరకు ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటుంది**
**ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలు నడుపబోతుంది అనేది దుష్ప్రచారం మాత్రమే అందులో వాస్తవం లేదు -- మంత్రి పొన్నం ప్రభాకర్**



హైదరాబాద్, ఆగస్టు 17, జన తెలంగాణ 2026: మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను తెలంగాణ కేకేసీ యూనియన్ ప్రతినిధులు కలిసి ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సమస్యలను ఇప్పటికే కేబినెట్‌లో చర్చించామని తెలిపారు. త్వరలోనే రవాణా శాఖ తరపున కార్మిక శాఖతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆటో కార్మికుల సంక్షేమం కోసం హామీ ఇచ్చిన విధంగా వీలైనంత త్వరలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**ఆటో ఛార్జీల పెంపుపై పరిశీలన**

ఆటో ఛార్జీలను పెంచాలని ఆటో కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయని మంత్రి తెలిపారు. 2012లో ఆటో ఛార్జీలు పెరిగాయని, దాదాపు 14 సంవత్సరాలుగా ఛార్జీల పెంపు జరగలేదన్నారు. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు వాహనాల ధరలు, నిర్వహణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఆటో కార్మికుల ఇబ్బందులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని చెప్పారు.

అయితే ప్రయాణికులపై అదనపు భారం పడకుండా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలపై దుష్ప్రచారం చేయొద్దు

ఆర్టీసీ తరపున ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసి ఆర్టీసీనే ఆటోలు నడుపుతుందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

ఆటో కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా ఆర్టీసీకి ఎలాంటి ఆలోచన లేదని తేల్చి చెప్పారు.

ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేయదని స్పష్టంగా పేర్కొన్నారు.

లాస్ట్ మైల్ కనెక్టివిటీపై దృష్టి

లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ, రైల్వే, మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థలను పరస్పరం అనుసంధానం చేసి ప్రయాణికులకు ఇంటి నుంచి బయలుదేరినప్పటి నుంచి తిరిగి ఇంటికి చేరే వరకు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

ఆర్టీసీ రైళ్లు కొనుగోలు చేయదని, రైల్వే సంస్థలు ఆటోలు కొనుగోలు చేయవని, అదే విధంగా ఆర్టీసీ కూడా ఆటోల కొనుగోలుకు వెళ్లదని మంత్రి స్పష్టం చేశారు.

డీజిల్, పెట్రోల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు రూ.1.50 లక్షల సాయం

ఆటో కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం వినియోగంలో ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను రెట్రో ఫిట్మెంట్ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు ఒక్కో ఆటోకు రూ.1.50 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ఆటో కార్మికులకు మరింత మేలు చేసేలా త్వరలోనే శుభవార్త చెబుతామని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

ఆటో కార్మికుల సంక్షేమం ప్రభుత్వం బాధ్యత

ఆటో కార్మికుల ఉపాధికి పూర్తి రక్షణ గా ప్రభుత్వం ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ భద్రతా చర్యలు

**ఖాజాగూడ ఞూా మల్కంచెరువు ప్రాంతాలలో జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్ ఆకస్మిక తనిఖీ**

హైదరాబాద్ ఆగస్టు 17 జన తెలంగాణ



సైబరాబాద్ కమ్యూనిటీకి మెరుగైన, సురక్షితమైన ట్రాఫిక్ వ్యవస్థను అందించడమే లక్ష్యంగా సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ సున్‌ప్రీత్ సింగ్ ఞూా సోమవారం ఖాజాగూడ మరియు మల్కంచెరువు ప్రాంతాలలో పర్యటించి, అక్కడి ట్రాఫిక్ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన ఖాజాగూడలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (ఞూా) వద్ద ఏర్పాటు చేయతలపెట్టిన ప్రతిపాదిత నూతన యూ-టర్న్ ప్రాంతాన్ని పరిశీలించడంతో పాటు, స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు.

కీలక ఆదేశాలు మరియు సూచనలు:

కొత్త యూ-టర్న్ ఏర్పాటు: ఖాజాగూడ ఞూా వద్ద ప్రస్తుతం ఉన్న పాత యూ-టర్న్‌ను పూర్తిగా మూసివేసి, దానికంటే సుమారు 70 మీటర్ల ముందుగా కొత్త యూ-టర్న్‌ను ఏర్పాటు చేయాలని ాణజూ ట్రాఫిక్ (శేరిలింగంపల్లి), ాజూ మాదాపూర్ ట్రాఫిక్, మరియు ాఌూ రాయదుర్గం ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, వాహనదారులు రాంగ్ రూట్‌లో (తప్పు మార్గంలో) ప్రయాణించడాన్ని పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు.

మల్కంచెరువు హైటెన్షన్ రోడ్డు పరిశీలన: అనంతరం మల్కంచెరువు వెనుక వైపు ఉన్న హైటెన్షన్ రోడ్డును సందర్శించి ట్రాఫిక్ రద్దీని సమీక్షించారు. తక్కువ దూరంలోనే రెండు యూ-టర్న్‌లు ఉండటం వల్ల వాహనాల రాకపోకల్లో గందరగోళం ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని గుర్తించారు. ఈ నేపథ్యంలో, అతి తక్కువ దూరంలో ఉన్న ఆ రెండు యూ-టర్న్‌లను మూసివేయాలని అధికారులను ఆదేశించారు.

రోడ్డు భద్రతను మరింత మెరుగుపరచడానికి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి మరియు వాహనాల సజావు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో స్థానిక ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నారు.

# భారత మాత ముద్దుబిడ్డ గోల్కొండ చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్



ఎక్కడైతే చట్టంచే సామాన్యుడి గొంతు నొక్కబడుతుందో, ఎక్కడైతే న్యాయం పాలకుల పాదాల కింద బందీ అవుతుందో,అక్కడే దీటైన దిక్కార పుడుతుంది ఆ దిక్కరమే పాపన్న పిడికిలై మొఘల్ సామ్రాజ్యంలో రాజ్యానికి ఎదురు నిలబడి పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, తెలంగాణ సమాజంలో లక్షలాది జనం అతన్ని ఆరాధిస్తారు. జానపదులు ఇప్పటికీ దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర, కర్నాటక, మరియు తమిళనాడులో పాపన్న భావజాల వ్యాప్తిని తమ కళల ద్వారా ఇప్పటికీ వినిపిస్తారు. ఆరోజుల్లోనే మచిలీపట్నం ఓడరేవు నుండి డచ్, ఫ్రెంచి వాళ్ళ నుంచి ఆధునిక ఆయుధాలను కొనుగోలు చేసి యుద్ధతంత్రం ద్వారా మొఘలు పాలకుపై దండెత్తి గోలుకొండను జయించిన గౌడ మహా వీరుడి చరిత్ర మట్టిలో మణిదీపంగా చరిత్ర పొరల్లో దాగి ఉంది. దాన్ని ఈ మధ్య కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

తెలంగాణ పాఠ్యాంశాలైన 7వ తరగతి సాంఘిక శాస్త్రంలో 132వ పేజీలో మొఘల్ ఎంపరర్‌గా పొందుపరచడం, కాకతీయ విశ్వవిద్యాలయం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ప్రకారం నూతన పీజీ సిలబస్ యం,ఏ తెలుగు సిలబస్ లో పాపన్న గౌడ్ సాహిత్యాన్ని పాఠ్యపుస్తకాలలో ఈ సంవత్సరం ప్రవేశపెట్టడం జరిగింది,మరుగున పడ్డ భారతీయ తొలి తెలుగు రాజు గా గౌరవిస్తున్న సందర్భంగా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ నెల ఆగస్టు 18 పాపన్న జయంతి సందర్భంగా పాపన్నను స్మరిస్తూ అతని గురించి.

ఎక్కడైతే దోపిడి పీడన ఉంటుందో అక్కడే ప్రజా ఉద్యమాలు పుట్టుకొస్తాయి. ఇదే సంఘటన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొఘల్ పాలనకు సమాంతరంగా స్వయం పాలన చేసి బహుజన కులాల గౌడ మహావీరుడిగా చరిత్ర సృష్టించాడు. వరంగల్ జిల్లా జనగామ తాలూకా, కిలాషాపూర్ గ్రామంలో గౌడ కులంలో పుట్టిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కల్లు గీసే వృత్తి చేసి జీవనం వెళ్లదీసేవాడు, ఆనాటి దోపిడి, పీడనకు, వ్యతిరేకంగా మూకుమ్మడిగా స్థానిక పాలకులకు వ్యతిరేకంగా పుట్టిన ఉద్యమం, మొగల్ సామ్రాజ్య పాలకులను గడగడలాడించింది. కిలాషాపూర్‌లో పుట్టిన స్వయంపాలన ఉద్యమం గోల్కొండను చుట్టుముట్టింది. ఈ ఉద్యమం పుట్టుక వెనుక అనేక కోణాలు ఉన్నాయి, సాంఘీక, ఆర్థిక సాంస్కృతిక తిరుగుబాటుగా మొదలైన ఈ పోరాటం ఢిల్లీ నవాబు బహదూర్‌షా స్వయాన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌ను స్వయంపాలకుడిగా సన్మానించడం జరిగింది. అత్యంత ఖరీదైన దుస్తులతో పాపన్న గౌడ్ ను సన్మానించాడు.

పాపన్నగౌడ్ జీవిత చరిత్రను గమనిస్తే అతన్ని అనేక కోణాల్లో విశ్లేషించవచ్చు. పాపన్నగౌడ్ అణిచివేతకు గురవుతున్న ప్రజలను కూడదీయడంలో విజయవంతం అయ్యాడు. పాపన్నగౌడ్ జీవితాన్ని, వీరత్వాన్ని, గొప్పతనాన్ని ఇంతవరకు జానపద కళాకారులు, గ్రామీణ సాంస్కృతిక జీవనంలో పెనవేసుకునే విధంగా తమ కళల ద్వారా కాపాడగలిగారు. తెలంగాణలో ఇప్పటికీ పాపన్నగౌడ్ ను గౌరవించి జయంతి ఉత్సవాలు జరుపుతున్నారు. పాపన్న గౌడ్ ను జానపదులు ఎంత పదిలంగా కాపాడరంటే దక్షణాది రాష్ట్రాల్లో అంతటా ఇతన్ని తలుస్తూ జానపదాల పాటలు అల్లారు, కర్ణాటక, బాళ్లారి, తమిళనాడు, ఆంధ్రలో, నెల్లూరు, కడప, మచిలీపట్నం వరకు జానపద సాహిత్యంలో పాపన్నకు సుస్థిరస్థానం దక్కింది. పాపన్నగౌడ్ ను పల్లె జానపదులు ఇంతగా ఆదరించడానికి అనేక మానవీయకోణాలు ఉన్నాయి, అతనిలో ఒక సామ్యవాది, మంచి పరిపాలకుడు ఉన్నాడు. పాపన్నగౌడ్ తన అనుచరుల్లో హిందూ, ముస్లీం, గిరిజన తెగలవారిని సమాన నిష్పత్తిలో ఏర్పరుచుకున్నారు. హిందూ కులవృత్తులు చేసుకున్టటవారు, ముదిరాజులు, యాదవులు, పద్మశాలీలు, మున్నూరు కాపు, వైశ్యులు, కుమ్మరి, కమ్మరి, మోదరి, చాకలి, మిగిలిన నలుగురు ఎరుకలి, యానది, కోయ, లంబాడి ఆది వాసిలను ముఖ్య అనుచరులుగా ఏర్పాటు చేసుకున్నారు. పాపన్నగౌడ్ చరిత్ర దేశంలోనే కాకుండా ఖండాంతరాలు దాటింది. లండన్ క్రేంబ్రిడ్జ యూనీవర్సిటీ వారు "ద సోషల్ హిస్టరీ ఆఫ్ ది డెక్కన్ ఇండియన్ లైవ్స్" అనే పుస్తకాన్ని ముద్రించి పాపన్నగౌడ్ ముఖచిత్రాన్ని పుస్తకంపై వేసి పాపన్నగౌడ్ చరిత్రను రిచెడ్ హీటెన్ అనే రచయిత ప్రపంచానికి తెలియజేసారు. అంతే కాకుండా లండన్ విక్టోరియా మ్యూజియం వారు పాపన్నగౌడ్ ముఖచిత్రాన్ని నేటికీ ప్రజల సందర్శనార్ధం పెట్టడం జరిగింది. ఆధునిక కాలంలో పేర్వారం జగన్నాధం, బుడ్డిగ ఆదినారాయణమూర్తి, బిరుదురాజు రామరాజు, కొంపెల్లి వెంకట్‌గౌడ్‌లు, మొదలగువారు వెలుగులోకి తెచ్చారు. ఇంతే కాకుండా ఆరోజుల్లోనే పన్నెండువేల అరకల భూమిని, వ్యవసాయ కూలీలకు పంపకం చేసాడు, వారిచ్చే సాధారణ కప్పంతో సైన్యాన్ని, పరిపాలన వ్యయాన్ని చక్కదిద్దేవాడు. తెలంగాణలో అత్యంత కట్టు దిట్టమైన పదకొండు కోటలు నిర్మించాడు. పాపన్నగౌడ్ ప్రజల అవసరాలను గుర్తించాడు కాబట్టి సామాన్య ప్రజలు గుండెల్లో దాచుకున్నారు. ఆనాటి అసాధారణ పరిస్థితుల్లో దాదాపు దశబ్దిన్నర కాలం పాటు పాపన్నగౌడ్ స్వయంపాలన చేశాడు అంటే ప్రజల మద్దతు. ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. పాపన్నగౌడ్ ఆరోజుల్లోనే ప్రజల ఆహార పద్ధతుల్లో మార్పును తీసుకువచ్చాడు. ప్రధానంగా తన గౌడ వర్గానికి సంబంధించిన వారు పూర్తిగా శాఖహారులుగా ఉండేవారు. ప్రధానంగా శైవ భక్తులుగా ఉండి, విభూది, శివ జపం చేస్తూ, మెడలో శివలింగాలు ధరించి, కనీసం ఉల్లిగడ్డ కూడ తినేవారు కాదట విదేశీ ముష్కరులను ఎదుర్కోవాలంటే శక్తి యుక్తి బలం కావాలని గ్రహించి, అలాంటి పరిస్థితులలో పాపన్నగౌడ్ సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి మాంసాహార భోజనం ఏర్పాటు చేసాడని జానపద కళాకారులు పాటల రూపం వినిపిస్తారు, ఇంతే కాకుండ తెలంగాణ అంతట పాపన్నగౌడ్ మరణంతరం పాపన్నగౌడ్ పేరును చాలామంది పెట్టుకున్నారు.

**తన గౌడ వర్గానికి సంబంధించి ఈ పేర్లు ఎక్కువ కనపడతాయి.**

పాపన్నగౌడ్ రక్షణ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకున్నాడు. అందుకు తాటికొండ, ఖిలాషాపూర్ కోటలు గమనించినపుడు తెలుస్తుంది. పాపన్నగౌడ్ నిర్మించిన కోటలు, బహుమనీ, కుతుబ్‌షా మరియు మొగల్ పాలకుల నిర్మాణంను పోలి ఉన్నాయి, కోట నిర్మాణం. 16 అడుగుల వెడల్పు 2 అడుగుల ఎత్తులో కట్టు దిట్టమైనవిగా, కళా కందం నిర్మించారు. పాపన్నగౌడ్ మొగల్ అధికార సామ్రాజ్య పరిధి లో తన ప్రధాన కోటలను నిర్మించి మొగల్ పాలకులకు సమంతరపాలన చేశాడని తెలుస్తుంది. పాపన్నగౌడ్ ప్రధాన వ్యయం ఆయుధాల కొనుగోలు మరియు రవాణ, దుర్గంల నిర్మాణం, సైన్యానికి జీతాలు, శత్రు రహస్యాలు చేరవేసిన వారికి బహుమతులు, అసంఖ్యాక బలగానికి అవసరమైన ఖర్చులు, తాను ప్రయాణం చేస్తున్న పల్లకి మోసే బోయిల జీతబత్యాలు, తన అంగరక్షకుల జీతాలు ఇవన్నీ పాపన్న విశాల స్థాయిని అర్థం చేసుకోవాడానికి కొన్ని ఉదాహరణలు. పాపన్నగౌడ్ వ్యక్తిత్వన్ని గమనించినపుడు. ఒక సాదారణ కల్లుగీయు అతను. అసాధరణ శక్తిగా ఎదగడానికి కారణం, సాంప్రదాయ విలువలను వ్యతిరేకించాడు. వేదాంత పద్ధతులను అంగీకరించలేదు. కరుడుకట్టిన వ్యక్తిత్వం కలిగి, ప్రజల కష్టలు తెలిసినవాడు కాబట్టి సామ్రాజ్యవాదులకు శత్రువుగా, బహుజనులకు ఆరాధ్యుడుగా పాపన్నగౌడ్ నిలిచాడు. ఆనాటి పరిస్థితుల్లో పాపన్నగౌడ్ ఆలోచనలు, తన కులం వారికి మిగతా కొంత మందికి అతివాదంగా కన్పించవచ్చు. పాపన్నగౌడ్ ఆలోచనలు మాత్రం ఎంతో ఆధునీకతమైనవి అందుకే సాంప్రదాయ కులవృ త్తిని మాని ఆయువుపట్టు రాజ్యాధికారంలోనే ఉన్నదన్న సత్యన్ని తెలుసుకొని ఆవైపు అడుగులు వేసాడు. ఈ సమయంలో పాపన్నగౌడ్ భయంకరమైన కష్టాలు, ప్రశాంతత లేని జీవితం. అతి స్వల్ప ఆనందం కూడా లేని జీవితం గడిపాడు. జన్మతః గౌడ కులంలో పుట్టిన ఒక సాధరణ వ్యక్తి రాజ్యాధికార కాంక్ష అతన్ని అంత గొప్ప వ్యక్తిగా శక్తిగా మార్చగలిగింది. అంటే ప్రధానమైన కారణం గౌడులు సోమవంశ క్షత్రియులు అయివుండడమే

అసాధారణ వ్యక్తిగా తెలంగాణ కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్ళిన పాపన్న చరిత్రను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా జరపడం పాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఈనెల 18వ తారీకు నాడు రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారు ఆవిష్కరిస్తామని చెప్పడం యావత్ తెలంగాణ ప్రజలు తరపున ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను,ఈ విగ్రహం పెట్టడంలో గౌడ సంఘలు, తెలంగాణ ప్రజా సంఘాల కీలక పాత్ర ఎంతో ఉందని గర్వంగా చెప్పుకోవచ్చు అని అలాగే పాపన్నగౌడ్ నిర్మించిన కోటలను పరిరక్షించి పర్యాటక కేంద్రాలుగా చేయాలని పాపన్నగౌడ్ జీవిత చరిత్రపైన అతనికి చెందిన జానపదుల సాహిత్యంపైన పరిశోధన జరపాలని కోరుకుంటున్నాను.

డా,,చిర్ర రాజు గౌడ్.
దీూా చైర్మన్
తెలుగు విభాగం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
కాకతీయ విశ్వవిద్యాలయం.
9849217566.

# ప్రజావాణిలో కలెక్టర్‌కు మున్సిపల్ కార్మికుల వినతి

- మున్సిపల్ కార్మికులకు రూ.26 వేల వేతనం ఇవ్వాలి
- సమస్యలు పరిష్కరించకుంటే సెప్టెంబర్ 11న చలో హైదరాబాద్: సీఐటీయూ



మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయడంతో పాటు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు యూనియన్ నాయకులు వినతిపత్రం సమర్పించారు.

అనంతరం ఎన్. శ్రీనివాస్, సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి కే. ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ పట్టణాలు, నగరాల పరిశుభ్రత, పారిశుధ్యం, ప్రజారోగ్య పరిరక్షణలో మున్సిపల్ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారి సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని కోరారు.

సొంత ఇల్లు లేని మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ పథకం ద్వారా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్లు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్ తదితర విధానాల్లో పనిచేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.


కార్మికులకు నాణ్యమైన యూనిఫాంలు, సేఫ్టీ షూస్, రక్షణ పరికరాలను సకాలంలో అందించాలని, అందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి ఈఎస్ఐ కార్డులు, పీఎఫ్ స్లిప్పులు ఇవ్వాలని కోరారు. ప్రతి మున్సిపల్ కార్మికుడికి రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దహన సంస్కారాల కోసం రూ.30 వేల ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

పని ప్రదేశాల్లో మహిళా కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టి, వేధింపులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు 8 గంటల పని విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని కోరారు.

కొన్ని సంవత్సరాలుగా డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు డ్రైవర్ హోదా కల్పించి, రూ.19,500 డ్రైవర్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులను వేధించే అధికారులపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 11న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు ఎన్. శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# బాల్యమిత్రుడి ఐ ఆర్ ఎస్ కుమారుడి వివాహ వేడుకకు హాజరైన పూర్వ విద్యార్థుల బృందం



బాలసముద్రం ఎస్‌టీ హాస్టల్‌లో సుమారు 40 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న బాల్యమిత్రుడు ఐ ఆర్ ఎస్ భూక్య ఈరియా నాయక్ కుమారుడి వివాహ మహోత్సవానికి పూర్వ విద్యార్థుల మిత్రబృందం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వివాహ వేడుకకు డీఎస్పీ అజ్మీర పెద్దన్న కుమార్, ఎన్ పీడీసీఎల్‌లో విధులు నిర్వహిస్తున్న అజ్మీర శ్రీరాం నాయక్, బిహెచ్‌ఈఎల్‌లో విధులు నిర్వహిస్తున్న భరత్ శ్రీ నాయక్, ఎన్ పీడీసీఎల్‌లో పనిచేస్తున్న సీతారాం నాయక్, ఉపాధ్యాయుడు బలరాం నాయక్, ఎల్ఐసీలో విధులు నిర్వహిస్తున్న పరశురాం నాయక్, హరిదాస్ నాయక్ ఎయిర్ ఇండియాలో , శ్రీనాథ్ ఎన్ పి డి సి ఎల్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా పాత మిత్రులంతా ఆత్మీయంగా కలుసుకుని నాటి బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజావాణికి విశేష స్పందన.. 92 వినతులు స్వీకరణ

- ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) మాలతి ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు, దరఖాస్తుదారులు మొత్తం 92 వినతులను అధికారులకు సమర్పించారు. ప్రధానంగా రెవెన్యూ, భూ సంబంధిత సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పింఛన్లు, డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సరఫరా, ఆసరా పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలపై వినతులు అందాయి.

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిధిలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ అవగాహనలో ప్రతిభచాటిన గీతం విద్యార్థులు

## 'సురక్షా కా తిరంగా' కార్యక్రమంలో ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున చేతుల మీదుగా పురస్కారం



ఆన్ లైన్ సైబర్ నేరాలను నిరోధించేలా నిర్వహించిన రాష్ట్ర స్థాయి షార్ట్ వీడియో, రీల్పోటీలోహైదరాబాదులోనిగీతండీమ్డ్విశ్వవిద్యాలయం విద్యార్థులు అగ్రస్థానం సాధించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ) తన స్పార్క్ (అవగాహన, బాధ్యతాయుతమైన సైబర్ స్పేస్ కోసం విద్యార్థి కార్యక్రమం)లో భాగంగా 'సురక్షా కా తిరంగా: అప్రమత్తంగా ఉండండి, క్షుణ్ణంగా తెలుసుకోండి, సైబర్ సురక్షితంగా ఉండండి' పేరిట బంజారాహిల్స్ లోని ఇంటిగ్రెటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో ఈ పోటీలను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జున, తెలంగాణ పోలీసు డైరెక్టర్ జనరల్ సి.వి. ఆనంద్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, హైదరాబాదులో పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ సహా పలువురు ప్రముఖులు, సీనియర్ పోలీసు అధికారులు హాజరయ్యారు.

'మోసాల నుంచి స్వేచ్ఛ' అనే ఇతివృత్తంతో స్వాతంత్ర్య దినోత్సవ సైబర్ అవగాహన ప్రచారంలో భాగంగా, విద్యార్థులు, ప్రజలు సురక్షితమైన డిజిటల్ పద్ధతులను అవలంబించేలా, సైబర్ బెదిరింపుల పట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రోత్సహించడానికి, ఆన్ లైన్ మోసాలను నివారించడంపై అవగాహన కల్పించడానికి టీజీసీఎస్బీ రాష్ట్ర వ్యాప్తంగా ఒక లఘు వీడియో, రీల్ పోటీని నిర్వహించింది. హైదరాబాదు ప్రాంగణంలోని గీతం స్పార్క్ క్లబ్ ఈ రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని, తమ ప్రభావవంతమైన సృజనాత్మక ప్రదర్శనకు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. సైబర్ భద్రతను,బాధ్యతాయుతమైన డిజిటల్ ప్రవర్తనను ప్రోత్సహించడంలో వారు చేసిన కృషికి గుర్తింపుగా, ఈ కార్యక్రమంలో గీతం విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.

సైబర్ అవగాహన ప్రచారానికి విద్యార్థులు చేస్తున్న కృషికి మద్దతునిచ్చిన సంగారెడ్డి డీఎస్పీ వేణుగోపాలరెడ్డి సహకారంతో గీతం జట్టు ఈ పోటీలలో పాల్గొంది. సురక్షితమైన, మరింత బాధ్యతాయుతమైన డిజిటల్ వాతావరణాన్ని సృష్టించే లక్ష్యంతో చేపట్టిన ఈ పోటీలలో విద్యార్థులు చూపిన సృజనాత్మకత, అవగాహన, చురుకైన భాగస్వామ్యానికి గీతం నాయకత్వం వారిని అభినందించింది. ఈ విజయం, గొప్ప సామాజిక చైతన్యం కల్పించడం కోసం తమ జ్ఞానాన్ని, ప్రతిభను వినియోగించడంలో గీతం విద్యార్థులకున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ లోని కృత్రిమ మేధస్సు-డేటా సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.శశివర్ధన్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ గుర్తింపు గీతంకు గర్వకారణమే గాక, సైబర్ అవగాహన, బాధ్యతాయుతమైన సాంకేతిక వినియోగం, సామాజిక ప్రాముఖ్యత గల కార్యక్రమాలలో విద్యార్థుల భాగస్వామ్యంపై విశ్వవిద్యాలయం నిరంతరం చూపుతున్న ప్రాధాన్యతను ఇది నొక్కి చెబుతుంది.

# బిగ్ బాస్ సెలబ్రిటీలు అతిథులుగా ఘనంగా "సాం3" మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్

**జన తెలంగాణ సినిమా**

స్రామ్రాట్, డీమోన్ పవన్, లిఖిత (రాను బొంబాయికి రాను సాంగ్ ఫేమ్) హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సాం3". ఈ చిత్రాన్ని లక్ష్మి కృష్ణ ఫిలింస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.2గా నిర్మాత వి. విజయ నిర్మిస్తున్నారు. నటుడు, దర్శకుడు కృష్ణ మాయ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లో "సాం3" సినిమా టీజర్ ఛ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు బిగ్ బాస్ సెలబ్రిటీలు పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో

సింగర్, బిగ్ బాస్ ఫేమ్ రాము రాథోడ్ మాట్లాడుతూ – "సాం3" సినిమా టీజర్ నాకు బాగా నచ్చింది. స్రామ్రాట్, లిఖిత, డీమోన్ పవన్ తమ పర్ ఫార్మెన్స్ లతో ఆకట్టుకున్నారు. ఈ సినిమాలో వాళ్లు పోటా పోటీగా నటించారని అనిపిస్తోంది. ఈ సినిమా పెద్ద హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. అన్నారు.

నటుడు సంజయ్ తుమ్మ మాట్లాడుతూ – "సాం3" సినిమా టీజర్ చాలా బాగుంది. డైరెక్టర్ కృష్ణ మాయ, ఇతర టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. నేను డీమోన్ పవన్ నటనకు అభిమానిని. ఆయన ఫ్యూచర్ లో మంచి పేరు తెచ్చుకుంటారు. ఒక మెగాస్టార్ చిరంజీవి, మహేశ్ బాబు, నాని లా పేరు తెచ్చుకుంటాడని నమ్మకంగా చెప్పగలను. అన్నారు.

నటి హారిక మాట్లాడుతూ – ఈ సినిమాలో నేనొక ఇంపార్టెంట్ రోల్ చేశాను. నేను ఈ పాత్రలో మెప్పించగలను అని నమ్మి అవకాశం ఇచ్చిన డైరెక్టర్ కృష్ణ మాయ కి థ్యాంక్స్. ఆయనకు సినిమా అంటే చాలా ప్యాషన్. పొద్దుటి నుంచి రాత్రి వరకు అదే ప్యాషన్ తో ఎనర్జీతో వర్క్ చేస్తుంటారు. స్రామ్రాట్ తన క్యారెక్టర్ లో నటించారు అనేకంటే జీవించారు అని చెప్పాలి. మా సినిమా టీజర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్ననాను. త్వరలో రిలీజ్ కు వస్తున్న సినిమాను కూడా సపోర్ట్ చేయాలని కోరుతున్నా. అన్నారు.

నటి రీతు చౌదరి మాట్లాడుతూ – ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొనే అవకాశం రావడం సంతోషంగా ఉంది. "సాం3" సినిమా టీజర్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. టీజర్ లో లవ్ అండ్ లైఫ్ గురించి చూపించారు. నా దృష్టిలో లైఫ్ లో ఎలా కష్టాలు ఉంటాయో లవ్ లో కూడా ఉంటాయి. ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ వెళ్తేనే హ్యాపీగా ఉంటాం. టీజర్ లాగే సినిమా కూడా మంచి రెస్పాన్స్ తెచ్చుకోవాలని టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. మా పవన్ ఈ చిత్రంతో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ – కృష్ణ మాయ సినిమా పట్ల ప్యాషన్ ఉన్న టెక్నీషియన్. నేను ప్రొడ్యూస్ చేసిన అన్ని సినిమాలకు వర్క్ చేశాడు. నటుడిగా, ఆర్ట్ డైరెక్టర్ గా నా మూవీస్ కు పనిచేశాడు. ఎంత కష్టమైన వర్క్ అయినా చేస్తాడు. సినిమా అంటే అతనికి అంత ఇష్టం. గతంలో రైల్వే స్టేషన్ అనే సినిమా చేశాడు. ఈ సినిమాతో మరింత మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నా.య టీజర్ చాలా బాగుంది. పవన్ కు ఈ సినిమా మంచి పేరు తేవాలి. అతన్ని చూస్తుంటే దుల్కర్ సల్మాన్ లా అనిపిస్తాడు. "సాం3" సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

హీరో డీమోన్ పవన్ మాట్లాడుతూ – మా "సాం3" సినిమా టీజర్ లాంఛ్ ఈవెంట్ కు వచ్చిన అతిథులు అందరికీ థ్యాంక్స్. నా స్నేహితులు చాలా మంది ఈ కార్యక్రమంలో పాల్గొని విష్ చేయడం ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో హీరోగా నటించే అవకాశం కల్పించిన కృష్ణ మాయ గారికి థ్యాంక్స్. సినిమా పట్ల ఆయనకు మంచి విజన్ ఉంది. ప్రేక్షకులందరినీ ఎంగేజ్ చేసే ఒక మంచి మూవీని ఆయన మన ముందుకు తీసుకురాబోతున్నారు. నా కో ఆర్టిస్ట్స్ స్రామ్రాట్, లిఖితతో వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. టీజర్ లాగే సినిమా కూడా మీ అందరినీ ఆకట్టుకుంటుందని నమ్ముతున్నాను. అన్నారు.

హీరోయిన్ లిఖిత మాట్లాడుతూ – నేను కూడా మీతో పాటే "సాం3" సినిమా టీజర్ చూస్తున్నాను. టీజర్ చాలా బాగుంది. మా



మూవీలో సాంగ్స్ కూడా బాగా వచ్చాయి. ఈ కథ చెబుతున్నప్పుడే ఎలాగైనా ఈ సినిమాలో నటించాలి అనేంత ఇష్టం ఏర్పడింది. మేమంతా సినిమాలో ఇంత బాగా ఇన్వాల్వ్ అయి చేశామంటే అందుకు మా డైరెక్టర్ కృష్ణమాయ కారణం. సినిమా బిగినింగ్ నుంచి ఎండ్ వరకు కంప్లీట్ గా ఎంగేజ్ చేసేలా ఉంటుంది. ఈ చిత్రంతో ప్రేక్షకుల ఆదరణ, అభిమానం పొందుతాననే నమ్మకం ఉంది. మీ అందరి సపోర్ట్ మా సినిమాకు ఉండాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరో స్రామ్రాట్ మాట్లాడుతూ – నన్ను ఇప్పటిదాకా మన మూవీస్ లో లవర్ బాయ్ లా, చాక్లెట బాయ్ లా, ఫియాన్సే లా, డబ్బున్న కుర్రాడిలా చూపించారు. అలాంటి క్యారెక్టర్స్ ఎక్కువగా వస్తుండేవి. ఒకే తరహా పాత్రలు చేస్తున్నాననే ఫీల్ నాలో ఉండేది. అలాంటి టైమ్ లో కృష్ణ మాయ ఈ సినిమా స్టోరీ చెప్పాడు. కథ వింటున్నప్పుడు ఇంటర్వెల్ తర్వాత ఏమవుతుంది అనే క్యూరియాసిటీ కలిగింది. "సాం3"లో నన్ను త్రివిక్రమరాజు పాత్రలో కొత్తగా చూస్తారు. నేను ఇలాంటి క్యారెక్టర్ ఎప్పుడూ చేయలేదు. రియల్ ఇన్సిడెంట్స్ బేస్ చేసుకుని రూపొందిస్తున్న చిత్రమిది. ఈ సినిమా నాకు రీలాంఛ్ లాంటిది అనుకోవచ్చు. ప్రేక్షకులు నన్ను ఈ క్యారెక్టర్ లో ఇష్టపడతారని ఆశిస్తున్నాను. ఇలాంటి మంచి మూవీ చేసే అవకాశం కల్పించిన డైరెక్టర్ కృష్ణ మాయకు థ్యాంక్స్. మా మూవీ టీజర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్నాను. అన్నారు.

ప్రొడ్యూసర్ వి. విజయ మాట్లాడుతూ – మా మూవీ టీజర్ లాంఛ్ ఈవెంట్ కు అతిథులుగా వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. సుధావల్లి, నాగవర్ధిని మాకు ఎంతో సపోర్ట్ చేశారు. మీ అందరి సపోర్ట్ తో ఇలాంటి మంచి చిత్రాలు మరిన్ని ప్రొడ్యూస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

డైరెక్టర్ కృష్ణమాయ మాట్లాడుతూ – సినిమా ప్రొడక్షన్ ఎలా చేయాలి అనేది నేను అశోక్ కుమార్ గారిని చూసి నేర్చుకున్నా. ఆయన నాకు గురువు. సినిమా దర్శకత్వం రామ్ గోపాల్ వర్మ, మణిరత్నం గారి దగ్గర వర్క్ చేసినప్పుడు తెలుసుకున్నాను. మా ఆర్టిస్టులు స్రామ్రాట్, పవన్, లిఖిత ముగ్గురూ అద్భుతంగా నటించారు. మూవీ క్లైమాక్స్ లో స్రామ్రాట్ పర్ ఫార్మెన్స్ చూడాల్సిందే. అలాగే లిఖిత ఎలాంటి పర్ ఫార్మెన్స్ కావాలన్నా చేసి చూపించింది. ఆమె నటనకు ఆశ్చర్యపోయాను. పవన్ నిజంగా గొప్ప పర్ ఫార్మర్. ఆయనకు ఫ్యూచర్ లో మంచి పేరొస్తుంది. నేనే మరో సినిమాకు ఆయనను లాక్ చేశా. తర్వాత పవన్ అంత ఈజీగా దొరకడు. ఈ సినిమాను అన్ని విషయాల్లో సక్సెస్ ఫుల్ గా తీసుకెళ్తున్నాం. ఇది టీజర్ మాత్రమే సినిమాలో ఇంకా స్ట్రాంగ్ కంటెంట్ చూస్తారు. త్వరలోనే మా చిత్రాన్ని గ్రాండ్ గా రిలీజ్ కు తీసుకొస్తాం. అన్నారు.

నటీనటులు – స్రామ్రాట్, డీమోన్ పవన్, లిఖిత, హారిక, తదితరులు

టెక్నికల్ టీమ్
స్టంట్స్ – అఖిల్
ఎడిటర్ – శివ శర్వాణి
డీవోపీ – పవన్ మణి
మ్యూజిక్ డైరెక్టర్ – సాయి కార్తీక్
ప్రొడ్యూసర్ – వి. విజయ
ఆర్ట్ డైరెక్టర్, స్టోరీ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ – కృష్ణ మాయ
పీఆర్ఓ – బి.వీరబాబు

# 'అమీర్ లోగ్' కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఉంటుంది - దర్శకుడు రమణా రెడ్డి సోమ

**జన తెలంగాణ సినిమా**

'అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై మాధవి రెడ్డి సోమ నిర్మించిన తొలి చిత్రం 'అమీర్ లోగ్'. ఈ మూవీకి రమణా రెడ్డి సోమ దర్శకత్వం వహించారు. ఈ సినిమాకి మనోహర్ రెడ్డి మంచురి సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంలో వీజ హరి, మనోజ్, శశిధర్ ప్రధాన పాత్రల్లో నటించగా.. వేధా జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయోగి కీలక పాత్రలు పోషించారు. రానా దగ్గుబాటి సంస్థ 'స్పిరిట్ మీడియా' ఈ మూవీని తెలుగులో ఆగస్ట్ 21న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా దర్శకుడు రమణా రెడ్డి సోమ మీడియాతో మాట్లాడుతూ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే..



## మీ నేపథ్యం గురించి చెప్పండి?

మాది నల్గొండ జిల్లాలోని రాఘవపురం. 1997లోనే ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌కి వచ్చాను. జేఎన్టీయూలో ఆర్టిటెక్ట్ చదివాను. ఆ టైంలోనే ఎక్కువగా సినిమాలు చూస్తుండేవాడ్ని. 2007లోనే ఆఫీస్ స్టార్ట్ చేశాను. అర్కిటెక్చర్ ఇండస్ట్రీలో నాకు ఇరవై ఏళ్ల అనుభవం ఉంది. కరోనా టైంలో సొంత ఊరికి వెళ్లాను. అప్పుడు ఖాళీగా ఉండటంతో ఓటీటీలో మరిన్ని సినిమాలు చూశాను.

సినిమాలు తీయాలనే ఆలోచన ఎలా వచ్చింది?

కథలు రాయడం, చదవడం నాకు చాలా ఇష్టం. ఆరేడేళ్ల నుంచి కథల నుంచి రాయడం ప్రారంభించాను. నా సొంత అనుభవాలు, చూసిన వాటి నుంచి ఎన్నో రాసేవాడ్ని. తర్వాత సినిమాకి కథలు ఎలా రాయాలని నా స్నేహితుడి ద్వారా నేర్చుకున్నాను. యూట్యూబ్ ద్వారా కొంత నేర్చుకున్నాను. ఆ తర్వాత కొంత మంది ఫ్రెండ్స్ సాయంతో షూటింగ్ సెట్‌కి వెళ్లాను. అలా మెల్లిగా సినిమాలతో నా జర్నీ ప్రారంభమైంది.

మొదటి సినీ ప్రయత్నం గురించి చెప్పండి?

మూడేళ్ల క్రితం షార్ట్ ఫిల్మ్ తీశాను. రాత్రి రాశా.. ఉదయం పూట షూటింగ్ చేసేశాం. ఊర్లో, సిటీలో కలిపి 33 నిమిషాలు ఫుటేజ్ వచ్చింది. అవుట్ పుట్ చూసి.. ఇలా కాదు.. ఇంకాస్త బాగా తీయాలని అనుకున్నాను. బౌండెడ్ స్క్రిప్ట్ రెడీ చేసుకున్నాకే సినిమా తీయాలని ఫిక్స్ అయ్యాను. పాడ్ కాస్ట్‌లో ఓ సారి మనోజ్ బాజ్‌పేయి మాట్లాడుతూ 'అమీర్ లోగ్' అని అన్నారు. అక్కడి నుంచి ఈ ప్రయాణం ప్రారంభమైంది.

'అమీర్ లోగ్' జర్నీ గురించి చెప్పండి?

'అమీర్ లోగ్' అనే టైటిల్‌ను ముందు ఫిక్స్ అయ్యాను. అక్కడి నుంచి అసలైన అమీర్ లోగ్ ఎవరు? అని రకరకాలుగా రాసుకున్నాను. ఓ బస్తీ, ముగ్గురు కుర్రాళ్లు అని కథను రాయడం ప్రారంభించాను. హైదరాబాద్ బస్తీని తెరపై అద్భుతంగా చూపించాలని అనుకున్నాను. రెండేళ్ల క్రితం స్క్రిప్ట్ పూర్తయింది. అందరితో చర్చించి, అందరి సలహాలు తీసుకునే స్క్రిప్ట్ రెడీ చేశాను. డెమో షూటింగ్ చేసి చాలా మందికి చూపించాం.

సింక్ సౌండ్‌తో చేయాలని ఎందుకు అనుకున్నారు?

ఆర్టిస్టులు ఎంతో నేచురల్‌గా నటించారు. కొంత డబ్బింగ్ చెప్పారు. కానీ నేను సెట్‌లో ఫీలైనట్టుగా.. డబ్బింగ్ తర్వాత ఫీల్ అవ్వలేకపోయాను. సౌండింగ్ నాకు సెట్ కాలేదు. అందుకే సింక్ సౌండ్‌కి వెళ్లాను. పైగా ఇలాంటి సినిమాకి అన్నీ సహజంగానే ఉండాలి. సెట్‌లు కూడా వేయలేం. బస్తీలోనే షూట్ చేయాలి. సింక్ సౌండ్‌తోనే ఆ ఎఫెక్ట్ కనిపిస్తుందని అనుకున్నాను.

ఎన్ని రోజుల్లో షూటింగ్ పూర్తి చేశారు?

దాదాపు మా సినిమాని బస్తీలోనే షూటింగ్ చేశారు. డెమోతో కలిపి దాదాపు 43 రోజులు అయింది. బస్తీతోనే కేవలం 38 రోజులు షూటింగ్ చేశాం. నైట్ టైంలో మా షూటింగ్ వల్ల బస్తీ వాళ్లు కాస్త ఇబ్బంది అయితే పడ్డారు (నవ్వుతూ).

రానా గారు, ఆయన టీం తీసుకుంటున్న జాగ్రత్తలు, ఇచ్చిన సలహాలు ఏంటి?

'అమీర్ లోగ్' సినిమాని స్పిరిట్ టీంకి చూపించాం. ఫస్ట్ హాఫ్ చూసే బాగుందని అన్నారు. సెకండాఫ్‌కి ఆడియెన్స్ నుంచి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ చూసి రానా గారి టీం అంతా సంతోషించారు. మాకు ఆయన ఇస్తున్న సపోర్ట్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. మా మూవీ గురించి రానా గారు పోస్ట్ కూడా వేశారు. త్వరలోనే ఆయన మా సినిమాని కూడా చూస్తారు.

హిందీ భాషని ఎక్కువగా చూపించారు? సినిమాలో సబ్ టైటిల్స్ ఏమైనా వేస్తారా?

మన హైదరాబాద్‌లో మాట్లాడినట్టుగానే సినిమాలో ఉంటుంది. యాస మాత్రమే కనిపిస్తుంది. మన తెలుగు పదాల్లోనే ఉర్దూ పదాలు ఉంటాయి. సినిమా చూసేటప్పుడు భాష అనేది అంతగా గుర్తుకు రాదు. ఆ సీన్‌లోని భావం అందరికీ అర్థం అవుతుంది. ప్రేక్షకులందరికీ మా సినిమా నచ్చుతుంది.

'అమీర్ లోగ్' సినిమాకి ఇప్పటి వరకు వచ్చిన రెస్పాన్స్ గురించి చెప్పండి?

'అమీర్ లోగ్' మూవీని ఇప్పటికి చాలా మందికి చూపించాను. రీసెంట్‌గానే చాలా మంది డైరెక్టర్లు, యాక్టర్లకు చూపించాను. అందులో వీఎన్ ఆదిత్య గారు 'అమీర్ లోగ్' చిత్రాన్ని మెచ్చుకున్నారు. రైటింగ్ అద్భుతంగా ఉందని ఆయన ఇచ్చిన ప్రశంసను నేను మర్చిపోలేను. అమితాబ్ 'ఝుండ్', రణ్ వీర్ సింగ్ 'గల్లీబాయ్' చిత్రాలతో పోల్చారు.

'అమీర్ లోగ్' మ్యూజిక్ గురించి చెప్పండి?

స్మరణ్‌ను ఓ దావత్ సాంగ్ ఇవ్వమని అడిగాను. కానీ స్మరణ్ సినిమాని చూసి ఎక్కడెక్కడ పాటలు ఉంటే బాగుంటుందో చెప్పాడు. అలా మాకు 10 అద్భుతమైన పాటల్ని ఇచ్చాడు. లిరిసిస్ట్ మనోజ్, నిఖిలేష్ మంచి సాహిత్యాన్ని అందించారు. కీరవాణి గారు పాడిన పాట దశాబ్దాల పాటుగా నిలిచి ఉంటుంది.

సెన్సార్ నుంచి వచ్చిన రిపోర్ట్ గురించి చెప్పండి?

ఓ నాలుగైదు చోట్ల మ్యూట్ చేయమని చెప్పారంతే. ప్రతీ ఒక్క పాత్ర ఇందులో మెయిన్ కారెక్టర్‌గా ఉంటుంది. ప్రతీ పాత్ర కోణంలోంచి కథ కనిపిస్తుంది. నేను ఆర్టిస్టులకు ఫ్రీడం ఇచ్చాను. దాంతో వాళ్లు కూడా సెట్‌లో డైలాగ్స్‌ను ఇంప్రవైజ్ చేశారు. మా చిత్రం కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఉంటుంది.

# సునీల్, అఖిల్ ఉడ్డెమారిల సైకాలజికల్ థ్రిల్లర్ 'ఫైట్ మహా' ట్రైలర్ రిలీజ్ - సినిమా ఆగస్టు 21న వరల్డ్‌వైడ్ రిలీజ్

**జన తెలంగాణ సినిమా**

సునీల్, అఖిల్ ఉడ్డెమారి, ప్రదాన పాత్రల్లో డా. శ్రీవాణి గోపిచంద్, వైష్ణవి, సిద్ధార్థ్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా "ఫైట్ మహా". కలలు నిజమైతే నిజం ఎవరిది అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. సరికొత్త సైకలాజికల్ థ్రిల్లర్ గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు ఆనంద్ చంద్ర. న్యూ ఐ మూవీస్ ఎల్ ఎల్ పీ బ్యానర్ పై ఏవీఎస్ రాజు, ఆర్ కుమార్ రాజు, ఆనంద్ చంద్ర నిర్మిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ చేతుల మీదుగా గత నెల విడుదల చేసిన టీజర్ అద్భుతమైన స్పందన వచ్చింది, మిలియన్ ప్లస్ వ్యూస్ తో ప్రస్తుతం ఆకట్టుకుంటుంది. కాగ ఈ రోజు 2 నిమిషాల 20 సెకండ్స్ నిడివిగల ట్రైలర్ విడుదల చేసారు. ఈ చిత్రం ఆగస్టు 21 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

ప్రొడ్యూసర్ ఏవీఎస్ రాజు మాట్లాడుతూ – "దర్శకుడు ఆనంద్ చంద్ర ఈ కథ చెప్పినప్పుడు మా అందరికీ బాగా నచ్చింది. కథే ఈ సినిమా నిర్మించేందుకు మమ్మల్ని ఇన్స్ పైర్ చేసింది. డైరెక్టర్ మాకు కథ ఎంత బాగా చెప్పాడో అంతే బాగా రూపొందించాడు. వైజాగ్, కేరళ, హైదరాబాద్ లో ఈ సినిమాను చిత్రీకరించాం.ఈ సినిమా పోస్టర్ లో కేవలం ఇద్దరు సునీల్, అఖిల్ ఉడ్డెమారి కనిపించినా షుమారు 40 మంది నటీ నటులు ఈ చిత్రం లో అలరించనున్నారు. జూలై నెలలో టీజర్ మా రాము చేతులమీదుగా విడుదల చేసాము మిలియన్ ప్లస్ వ్యూస్ తో అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నాం" అన్నారు.

డైరెక్టర్ ఆనంద్ చంద్ర మాట్లాడుతూ – " 'ఫైట్ మహా' లో మేము చూపించిన స్లీప్ వాకింగ్ అనే కాన్సెప్ట్ చాలా యునిక్ గా వుంటుంది. గతంలో ఇలాంటి కాన్సెప్ట్ తో సినిమాలు వచ్చినా, మన తెలుగు ప్రేక్షకులకు మాత్రం ఈ చిత్రంలోని కాన్సెప్ట్ కొత్తగా ఉంటుందని నమ్మకం ఉంది. ఈ చిత్రం ఒక వినూత్నమైన సైకాలజికల్ థ్రిల్లర్. కలలు, మానసిక రుగ్మత, విధి, అపరాధ భావన, ఎక్కడో దాగి ఉన్న నిజాల చుట్టూ తిరిగే ఈ కథ. 'మహా' అనేది మా మూవీలో మెయిల్ లీడ్ క్యారెక్టర్ పేరు. ఆయన తన జీవితంతో ఫైట్ చేస్తుంటాడు. అందుకే ఫైట్ మహా అనే టైటిల్ మా మూవీకి పెట్టాం. లైఫ్ లో నిరాశ, నిస్పృహలతో ఏ విషయాన్నీ అయినా వదిలిపెట్టకూడదు. నిత్యం పోరాడుతూనే ఉండాలి అనే మంచి సందేశం ఈ సినిమాలో చూపిస్తున్నాం." అన్నారు.

నటీనటులు – సునీల్, అఖిల్ ఉడ్డెమారి, డా. శ్రీవాణి గోపిచంద్, వైష్ణవి, సిద్ధార్థ్, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, దీపక్ కేశవ్, కృష్ణంరాజు (జోగి బ్రదర్స్), జబర్దస్త్ శాంతి కుమార్, ఆయేషా, హరీష్, పూర్ణ శ్రీ, మాస్టర్ రోహన్, మాస్టర్ జొన్న, హేమంత్ బాలాజీ, పద్మ వెంకట్, కందకట్ల, లక్ష్మి, సుమ రెడ్డి, నాగురిశ్లోకం, అభ భాయి జి. కల్యాణ్, మహేంద్రనాథ్, శ్రీ, పి.రామచంద్ర రాజు, ఏవీఎస్ రాజు, రోహిత్ కన్న, మధు యాదవ్, దాసరి శ్రుతి, అర్జున్, ఎం సీతరామశాస్త్రి, భవానీ శంకర్, మంజుల రాథోడ్

టెక్నికల్ టీమ్

బ్యానర్ – న్యూ ఐ మూవీస్ ఎల్ఎల్పీ
స్క్రిప్ట్, డైరెక్షన్ – ఆనంద్ చంద్ర
ప్రొడ్యూసర్స్ – ఏవీఎస్ రాజు, ఆర్ కుమార్ రాజు, ఆనంద్ చంద్ర
డీవోపీ – నాని ఐయివెల్లి
ఎడిటర్ – ఆనంద్ పవన్
ప్రొడక్షన్ డిజైనర్ – దేవర మధుకర్
మ్యూజిక్ – వసంత్ ఇసైపెట్టై
లిరిక్స్ – శ్రీరామ్ తపస్వి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – నరేంద్ర చారి
జజుూ – శ్రీనివాస్ నల్లగంట్ల, రోహిణి స్టూడియోస్
పీఆర్ఓ – రాంబాబు వర్మ

---------------------------------------

# శ్రీదేవి జీవిత కథలో నాదే బెస్ట్ చాప్టర్: రామ్ గోపాల్ వర్మ



దివంగత నటి శ్రీదేవి (రాతీఱసవజఱ) జీవితం ఆధారంగా 'ది ఎంప్రెస్' పేరుతో ఓ పుస్తకం రాబోతున్న సంగతి తెలిసిందే. రచయిత ధీరజ్ యు.కుమార్ రాసిన ఈ పుస్తకానికి సంబంధించిన వివరాలను.. ఆగస్టు 13న శ్రీదేవి జయంతి సందర్భంగా నటి ప్రియాంక చోప్రా ప్రకటించారు. అయితే ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ (=ఝఎ +శీజూఖశ్రీ ఝతీఝ) కూడా ఈ పుస్తకంలో ఒక అధ్యాయాన్ని రాశారట. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

"ఈ పుస్తకానికి 'ది ఎంప్రెస్' అనే పేరు పెట్టినట్లు నాకు తెలీదు. ఆ పేరు బయోగ్రఫీకి సరిపోతుంది. కానీ, అలా కాకుండా 'స్క్రీన్ క్వీన్' అని పెడితే బాగుండేది. నేనూ ఈ పుస్తకంలో ఓ చాప్టర్ రాశా. నేను రాసిందే బెస్ట్ అని రచయితలు చెబుతున్నారు. బహుశా, అందులో రాసిన ప్రతి ఒక్కరికీ వాళ్లు అలాగే చెబుతున్నారేమో" అని ఆర్జీవీ నవ్వుతూ చెప్పారు.

శ్రీదేవి జయంతి సందర్భంగా ఆమెను గుర్తుచేసుకున్నారా? తన సినిమాలేవైనా చూశారా? అని అడిగిన ప్రశ్నకు ఆర్జీవీ తనదైన శైలిలో బదులిచ్చారు. "లేదు.. చనిపోయిన వ్యక్తుల గురించి నేను అసలు ఆలోచించను. ఒకసారి వాళ్లు వెళ్లిపోయాక, నేను నా జీవితం మీద దృష్టి పెడతాను. ప్రస్తుతం హర్షవర్ధన్ రాణేతో తీస్తున్న 'పోలీస్ కంపెనీ' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నా. చనిపోయి ఇన్నేళ్లైనా.. తెరపై ఆమె చేసిన మ్యాజిక్ నాకిప్పటికీ అర్థం కాదు. 'మిస్టర్ ఇండియా'లో ఆమె చేసిన చార్లీ చాప్లిన్ సీక్వెన్స్ తీసుకోండి.. ఆ నటన వెనక ఉన్న నైపుణ్యాన్ని ఊహించడం అసాధ్యం. నేను డైరెక్ట్ చేసిన నటీమణులలో ఆమె ఒక భిన్నమైన వ్యక్తి. నేను శ్రీదేవితో 'క్షణక్షణం' సినిమా తీశా. ఈ మూవీ షూటింగ్ సమయంలో తన సత్తా ఏంటో నాకు అర్థమైంది. ఒక్కో సీన్‌కి శ్రీదేవి 15–20 రకాల ఎక్స్‌ప్రెషన్స్ ఇచ్చేది. ఆమెతో కలిసి పని చేయడం ఓ 7–స్టార్ హోటల్‌లో ఉన్నంత కంఫర్టబుల్‌గా అనిపిస్తుంది" అని ఆర్జీవీ కొనియాడారు.

ఇదే ఇంటర్వ్యూలో శ్రీదేవితో తన తొలి పరిచయాన్ని ఆర్జీవీ గుర్తుచేసుకున్నారు. "సినిమా కోసం శ్రీదేవిని కలిసేందుకు చెన్నైలోని తన ఇంటికి వెళ్లాను. నేను హాల్‌లో ఆమె తల్లితో పాటు కూర్చున్నాను. ముంబయికి వెళ్లే హడావుడిలో ఉన్న శ్రీదేవి ఫ్లైట్ మిస్ అవుతుందేమోననే కంగారులో లోపలికి, బయటకు తిరుగుతున్నారు. ఆమె రూమ్‌లోకి వచ్చిన ప్రతిసారీ ఏదో స్వచ్ఛమైన గాలి వీచినట్లు అనిపించింది. మానవాళికి శ్రీదేవి నిజంగానే ఉందన్న విషయం తెలిసేలా.. ఆమె ఒక్కసారైనా మళ్లీ భూమిపైకి వస్తే బాగుండనిపిస్తుంది" అని ఆయన చెప్పుకొచ్చారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775